
వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
గురువారం10, ఆగష్టు, 2023 16 పేజీలు

## తల్లి ఆశీస్సులతో రాష్ట్రం సుభీక్షం



16లో.. భోనమెత్తిన మంత్రి ఎర్రబెల్లి



# ధరఖాస్తుల స్వీకరణలో కరువైన స్పష్టత

- సందిగ్ధతలో అధికారులు
- అయోమయంలో లబ్ధిదారులు
- మరో 24 గంటల్లో ముగియనున్న గడువు
- మీ సేవా కేంద్రాల వద్ద బారులు తీరిన జనం

వివరాలు 2లో..

ప్రభాతవార్త ప్రతినిధి,వరంగల్: పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన గృహలక్ష్మీ పథకం ధరఖాస్తుల స్వీకరణలో స్పష్టత లేకపోవడంతో అధికారులు సైతం తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. గత కొన్ని ఏళ్ళు సొంతింటి కల లేకపోవడంతో అనేకమంది లబ్ధిదారులు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కోసం ఎదురుచూశారు. కాగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గృహలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టింది. ఇదిలా ఉంటే గృహలక్ష్మి పథకంలో నిలువ నీడలేని అనేక మంది నిరుపేద లబ్ధిదారులు ఇళ్ళ నిర్మాణాలు కోసం ధరఖాస్తులు చేసుకునేందుకు పోటీపడుతున్నారు. ఈ పథకంలో లబ్ది పొందాలనుకునే లబ్ధిదారులు ఈ నెల 10 లోపే మండల తహసిల్దార్ కార్యాలయంలో ధరఖాస్తులు తీసుకోవాలంటూ సోమవారం సాయంత్రం ఆదేశాలు జారీ కావడంతో గ్రామల్లో ఒక్కసారి వేడెక్కిన వాతావరణం కనిపిస్తుంది.

## నర్సంపేటలో ఘోర ప్రమాదం



- స్కూల్ బస్సును ఢీకొట్టిన జడ్పిఫ్లోర్‌లీడర్ వాహనం
- పెద్ది స్వప్నకు తప్పిన పెను ప్రమాదం
- 15మంది పిల్లలకు గాయాలు

నర్సంపేట, ప్రభాతవార్త : నర్సంపేట పట్టణంలో ప్రైవేటు స్కూల్ బస్సును వేగంగా వస్తున్న ఇన్నోవా కారు ఢీకొట్టిన సంఘటన కమలాపూర్ గ్రామ సమీపంలో బుదవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాలు ఈవిధంగా ఉన్నాయి. పట్టణంలోని పాత్‌ఫైండర్ స్కూల్‌కు చెందిన బస్సు 30 మంది పిల్లతో బయలుదేరి పోతుండగా కమలాపురం గ్రామానికి వెళ్లే మూల మలుపు వద్ద జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్నకు చెందిన ఇన్నోవా కారు స్కూల్ బస్సును ఢీకొట్టింది. 16లో..





2లో...

## ఆదివాసీలు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త: మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఏఎస్‌యు, ఏటిఎఫ్, ఏఎంఎస్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైజంక్షన్ నుండి ఐటిడిఏ వరకు ఆదివాసీ నాయకులు విద్యార్థులు, ఆట పాటలతో, నృత్యాలతో ర్యాలీ నిర్వహించారు.

విద్యయే అన్నిటికీ మూలం
వరద ప్రభావిత ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు
కలెక్టర్ ఇలా త్రిపాఠి



16లో..

## పిహెచ్‌సిల పనితీరు మెరుగు పరుస్తాం

గూడూరు, ప్రభాతవార్త : జిల్లాలో పిహెచ్‌సిల పనితీరు మరింత మెరుగు పరచి రోగులకు సక్రమమైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తామని నూతనంగా డిఎంహెచ్‌ఓగా భాధ్యతలు చేపట్టిన డాక్టర్ అంబాల అంబరీష అన్నారు. భాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా బుధవారం గూడూరు మండలంలోని అయోధ్యాపురం, తీగల వేణి పిహెచ్‌సిలతో పాటు గూడూరు సిహెచ్‌సిని సందర్శించారు.

# ధరఖాస్తుల స్వీకరణలో కరువైన స్పష్టత

(మొదటి పేజీ తరువాయి..)

సొంత జాగా ఉన్న లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం ద్వారా రూ.3లక్షల ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం అనేక మార్గదర్శకాలు జారీ చేసినప్పటికి లబ్ధిదారుల నుండి ధరఖాస్తులతో పాటు ఏఏ కాగితాలు పొందుపరిచారో స్పష్టత లేకపోవడంతో అనేక గ్రామాల్లో లబ్ధిదారులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. వాస్తవంగా సొంతింటి నిర్మాణాల కోసం ఎన్నో ఏళ్ళుగా కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసినా లబ్ధిదారులకు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మీ పథకంలో కొంతంత ఉపశమనం లభించినప్పటికి మూడు రోజుల వ్యవధి ఇచ్చి ధరఖాస్తు చేసుకోవాలనే ఆదేశాలతో తల్లిదండ్రుల నుండి వంశపారపర్యంగా వచ్చిన ఇళ్ల స్థలాలను ఎలా డాక్యుమెంట్ రూపంలో ధరఖాస్తులో పాటు జత చేయాలో తెలవక అనేకమంది లబ్ధిదారులు తీవ్ర గందరగోళంకు గురవుతున్నారు. సొంత జాగాలు ఉన్న లబ్ధిదారులకు స్థలాలు ఉన్నట్లు ఎవ్వరూ ధృవీకరణ చేయాలో అధికారులకు స్పష్టత లేకపోవడంతో లబ్ధిదారులకు సరైన సమాచారం ఇవ్వలేకపోతున్నారు. గృహలక్ష్మి పథకంలో ధరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు సొంత జాగా ఉన్నట్లు ధృవీకరణ పత్రంతో పాటు కులం, ఆదాయం, ధృవీకరణ పత్రాలు పొందుపరచాల్సి ఉండడంతో ధరఖాస్తు చేసుకోవడానికి మరో రెండు రోజులు ఇవ్వడంతో ఎలా కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు పొందగలుగుతామని స్థానిక అధికారులను ప్రశ్నిస్తే సరైన సమాధానం చెప్పలేక దాట వేత ధోరణి అవలంబిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు పొందడానికి అనేక మంది లబ్ధిదారులు పొదనంతా మీ సేవా కేంద్రాల వద్ద పడుకోవాల్సిన దుస్థితి మండల కేంద్రాల్లో నెలకొన్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గృహలక్ష్మి పథకాన్ని మరో 20 రోజుల పాటు పొడిగించి ఈ పథకంలో ధరఖాస్తు చేసుకోవడానికి లబ్ధిదారులు ఏయే ధృవీకరణ పత్రాలు పొందుపరచాల్సి ఉంటుందో స్పష్టత ఇవ్వడంతో పాటు సొంతింటి జాగలు కలిగిన లబ్ధిదారులకు స్థలాలు ఉన్నట్లు ఎవరూ ధృవీకరణ పత్రాలు జారీ చేయాలో స్పష్టత ఇవ్వాల్సిన ఎంతైనా ఉంది. ప్రభుత్వ గుడిసె లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలనే బృహత్కర లక్ష్యంతో రూపొందించిన గృహలక్ష్మీ పథకానికి సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిజమైన నిరుపేద లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి అందే ఆర్థిక సాయాన్ని ఏ మేరకుకు అందేలా చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే...

## ఆదివాసీలు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం ఐటీడీఏ ఆవరణలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ములుగు జిల్లా పరిషత్ ఛైర్మన్ బడే నాగజ్యోతి, ఏఎస్పీ సంకీర్త్ మరియు ఆదివాసీ నాయకులు హాజరై కొమరం భీం విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆదివాసీ అమరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీలు ఉన్నత లక్ష్యాలను సాధించాలని, విద్యయే అన్నిటికీ మూలమని, చదువుతో ఏదైనా సాధించవచ్చని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తనకు ములుగు జిల్లాలో మొదటి పోస్టింగ్ రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గిరిజనుల ఆశీస్సులతో, మేడారం సమ్మక్క , సారలమ్మల ఆశీస్సులతో ఇక్కడ పని చేయడం సంతోషంగా ఉందన్నారు. ఐటీడీఏలో గిరిజన సంక్షేమ పథకాలపై ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఏపీవోకు సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొండాయి గ్రామాన్ని గోవిందరాజుల కాలనీకి శాశ్వతంగా తరలించేందుకు ఫారెస్టు అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపనున్నట్లు తెలిపారు. గృహలక్ష్మీ పథకం దరఖాస్తులను ఐటీడీఏ కార్యాలయంలో మరియు తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా స్వీకరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరదల వల్ల రైతుల పొలాల్లో వేసిన ఇసుక మేటలు తొలగించేందుకు రైతు భీమాను అందించనున్నట్లు తెలిపారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఏఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో ఆదివాసీల సంఖ్య అధికంగా ఉందని, ఆదివాసీల మధ్య పని చేయడం అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. ఆదివాసీల జీవన విధానం దుర్భరంగా ఉంటుందని, వారి జీవన విధానం అడవులలో ప్రశాంత వాతావరణంలో నివసిస్తూ ఉంటారని అన్నారు. ఇటీవలే జంపన్నవాగు ఉధృతి వల్ల ఆదివాసీ గ్రామాలలో చాలా నష్టం వాటిల్లిందని,

1986 లో జంపన్న వాగు 7.9 మీటర్లు వచ్చిందని, ప్రస్తుతం ఈ ఏడాది 10.18 మీటర్లు అధికంగా 4మీటర్ల వరద ఎ క్కువగా రావడంతో అధిక నష్టం వాటిల్లిందని అన్నారు. అ ధికారులందరూ సమన్వయంతో పని చేశామని అన్నారు. ప్రభుత్వం ఆదివాసీలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ మధ్య నక్సలిజం ఛత్తీష్‌ఘడ్‌లో ఉండి వారు ఇక్కడి కాంట్రాక్టర్లను ఇసుక ర్యాంపుల వారిని బెదిరిస్తూ డబ్బులు గుంజుతూ అరాచకాలు సృష్టిస్తున్నారని అన్నారు. అమాయక గిరిజనులు నక్సలైట్ల మాయలో పడి వారి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఏ చిన్న సమస్య వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే మన జిల్లాలో 3 నెలలకు ఒకసారి డీటీ మ్యానిటరింగ్ కమాండ్ సమావేశం నిర్వహిస్తుందని, ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని, ఏదైనా సమస్య ఉంటే వారి దృష్టికి తీసుకెళ్తే పరిష్కరిస్తారని అన్నారు. అనంతరం జెడ్పి ఛైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ అటవీ భూములను సాగు చేసుకొని జీవిస్తున్న గిరి పుత్రులకు సీఎం కేసీఆర్ ఆ భూములకు యజమానులను చేశారని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 4లక్షల 6 వేల 369 ఎకరాలకు గాను, 1 లక్షా 51 వేల 146 మంది పోడు రైతులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అటవీ ఉత్పత్తులపై ఆధారపడిన అడవి బిడ్డలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. వరదల వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందుల ఏర్పడ్డాయి, కలెక్టర్, ఎస్పీ సూచనలతో ఎ న్డీఆర్ బృందాలతో వరదలలో చిక్కుకున్న వారిని రక్షించడానికి ప్రాణాలను పణంగా పెట్టి వారిని వరదల నుండి కాపాడటం జరిగిందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. అనంతరం తుడుందెబ్బ జాతీయ కో కన్వీనర్ పోడెం రత్నం, ఏటీఏఫ్ జిల్లా నాయకులు మైపతి సంపత్, పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోని ఆదివాసీ తెగల సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు పరిరక్షించాలని, ఆదివాసీలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేందుకు ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని 1994లో ఆగస్టు 9న ఆదివాసీల దినోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు. ములుగు జిల్లాలో అక్షరాస్యత శాతం తక్కువగా ఉందని దీనిపై అ ధికారులు దృష్టి సారించాలన్నారు. ములుగు జిల్లాలో ముగ్గురు మహిళా అధికారులు, మహిళా ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్, ఎంపీ సత్యవతి రాథోడన, ఎమ్మెల్యే సీతక్క, జెడ్పి చర్మన్ బడే నాగజ్యోతిలు మహిళలు కావడం వారి సేవలు మరింతగా విస్తరింప చేయడం మన అదృష్టమని అన్నారు. వరదలపై సమగ్ర నివేదిక తయారు చేసి ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రకారం పరిపాలన సాగించాలన్నారు. ఐటీడీఏ యంత్రాంగాన్ని స్వతంత్ర ప్రతిపత్తి గా పాలన సాగించాలని, ఆదివాసీల అభివృద్ధికి పాటు పడాలని కోరారు.ఐటిడిఏ జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 3ని అమలు చేయాలని, అక్రమ వలసలను నిర్మూలించాలని అన్నారు. ఐటిడిఏ పరిధిలో టీటీసీ, బీఈడీ కళాశాలలను ఏర్పాటు చేయాలని కోరారు. వరదల వల్ల పొలాల్లో వేసిన ఇసుక మేటలను తొలగించాలని, ఆదివాసీ గిరిజనులపై ఫారెస్టు దాడులను ఆపాలని కోరారు. ఐటిడిఏలో కలెక్టర్ ఆధ్వర్యంలో నెలకొక్కసారి ట్రైబల్ దర్బార్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, ఇఇ హేమలత, పెసా కో ఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, ఆదివాసీ నాయకులు యాసం రాజు, శ్రావణ్ కుమార్, బాలకృష్ణ, జిల్లా రైతు బంధు అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు వలియాబీ సలీం, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్,సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య , ఎంపీటీసీ అల్లి సుమలత శ్రీనివాస్, ఆదివాసీ సంఘ సభ్యులు, మహిళలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.






## గుడుంబాను పట్టుకున్న పోలీసులు

ప్రభుత్వ వ్యతిరేఖ కార్యకలాపాలు వద్దు. ఎస్ఐ రవికుమార్

మంగపేట ఆగస్టు9, ప్రభాతవార్త

మంగపేట మండలంలో ఎవరైనా గుడుంబా తయారు చేసినా అమ్మకాలు నిర్వహించినా చట్టపరంగా చర్యలు తప్పవని మంగపేట ఎస్ఐ రవి కుమార్ హెచ్చరించారు. బుధవారం ఉదయం 9గంటల ప్రాంతంలో ఎస్ఐ తన సిబ్బందితో కలిసి మంగపేట, కమలాపురంకు పెట్రోలింగ్ చేయడానికి వెళ్తున్న క్రమంలో గంపోనిగూడెం రైతు వేదిక వద్దకు రాగానే ఒక వ్యక్తి స్ప్లెండర్ బైక్‌పై మంగపేట వైపు వస్తున్న క్రమంలో పోలీస్ వాహనాన్ని చూసి తప్పించు కోవడానికి అనుమానాస్పదంగా కన్పించడంతో బైక్‌ను వెనుకకు తిప్పి పారి పోతుండగా అతన్ని పట్టుకుని వివరాలు అడిగి అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా దానిలో బ్యాగ్ ఉంది దానిలో 3ప్యాకెట్లు మొత్తం 19లీటర్ల గుడుంబా ఉందని గుర్తించారు. తని వివరాలు అడగ్గా కమలాపురానికి చెందిన వేముల లక్ష్మయ్య అని తెలిపినాడు. అతన్ని అదుపులోకి తీసుకుని పంచనామా చేశారు. గుడుంబాను, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మండలంలో ఎవరైనా గుడుంబా తయారు చేసినా, విక్రయించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మంగపేట ఎస్ఐ రవికుమార్ హెచ్చరించారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## గృహలక్ష్మీ పథకం ధరఖాస్తు గడువును పొడిగించాలి

గార్ల, ఆగష్టు9 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలకు గృహలక్ష్మీ పథకానికి ధరఖాస్తు గడువు తేదిని పొడించాలని సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ధరఖాస్తులు చేసుకున్న అర్హులైన ప్రతిఒక్కరికి పథకం కింద ఇండ్లు మంజూరు చేయాలని బుధవారం సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో డిమాండ్ ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ధరఖాస్తుదారులతో ఆందోళన చేపట్టి అనంతరం వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు కుల, ఆదాయ, నివాస ధృవీకరణపత్రాలు లేనివారు పొందడానికి సమయం పడుతుందని, ధరఖాస్తుప్రక్రియకు మరింత ఆలస్యం అవుతుందని, ధృవపత్రాలను త్వరగా మంజూరు చేయాలని కోరారు. భూములకు డాక్యుమెంట్లు నిబంధనలు లేకుండా ధరఖాస్తులు స్వీకరించాలని, ధరఖాస్తులు చేసుకొని గత 9యేండ్లు రేషన్‌కార్డులు పొందనివారు వందల సంఖ్యలో ఉన్నారని, ఇండ్ల స్థలాలు లేనివారిని కూడ అర్హతగా పరిగణించి పథకాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు హరినాయక్, గిరిప్రసాద్, పెద్దవెంకటేశ్వర్లు, అప్పిరెడ్డి, శ్రీను, లబ్ధిదారులు, తదితరులున్నారు.

## ఆదివాసీలు ఐక్యంగా పోరాడి సాధించుకోవాలి

గార్ల, ఆగష్టు9 ప్రభాతవార్త:

రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కుల పరిరక్షణ, సాధనకోసం ఆదివాసీలు ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ సీనియర్ నాయకులు జిగట వెంకన్న, ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర బాధ్యులు మోకాళ్ళ రామచంద్రు,లు కోరారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో వారు సంఘం నాయకులతో కలిసి కొమరంభీం విగ్రహానికి పూలమాలలు వేసి, ఆదివాసీ ఆకుపచ్చజెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు జీవన విధానం, సంస్కృతి సంప్రదాయాలు, రేలపాటలు, వనభోజన ఆహారం అలవాట్లు, వ్యవసాయ పోడు వ్యవసాయను ఆధునిక సమాజానికి తెలిపి అందించింది ఆదివాసీతెగలేన్నారు. కొమరంభీం ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషికి పాటుపడదామని అన్నారు. ఈకార్య క్రమంలో ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర బాధ్యులు మోకాళ్ళ రామచంద్రు, జిల్లా బాధ్యులు మాడె రామకృష్ణ, మండల బాధ్యులు కబ్బాకుల వెంకన్న, తుడుందెబ్బ దిమ్మేవ్యవస్థాపకులు ఎట్టి రాంచొర,, పట్టణపటేల్ తాటిరవి, తుడుందెబ్బ మండల నాయకులు మోకాళ్ళ శ్రీనివాస్, ఖమ్మం జిల్లా ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా బాధ్యులు కారం రాంబాబు, బంగారు రవి, తదితరులున్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

కన్నాయిగూడెం ప్రభాతవార్త:

మండలంలోని ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని కన్నాయిగూడెం మండల తుడుం దెబ్బ అధ్యక్షుడు గుండ్ల పాపారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం విప్లవ వీరుడు కొమరం భీమ్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోవడం బాబు హాజరయ్యారు. ఆయన ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలోని ఆదివాసులంతా తమ హక్కులు చట్టాలను భూములు, నీళ్లు, నిధులు, కాపాడుకునేందుకు ప్రభుత్వాలు సహకరించాలని అన్నారు. ఆదివాసి నాయకుల పోరాటాల ఫలితంగా ఆదివాసీలకు ప్రత్యేకమైన చట్టాలు హక్కులను సాంస్కృతిక సాంప్రదాయాలను కాపాడుకొనుటకు ఐక్యరాజ్యసమితి 1994లో ఆగస్టు 9వ తేదీన ప్రపంచం ఆదివాసి దినముగా ప్రకటించడం జరిగిందని అన్నారు. దీని ద్వారా ప్రపంచంలో దేశంలో రాష్ట్రంలో ఉన్న ఆదివాసులు తమ హక్కులు చట్టాలను కాపాడుకొనుటకు నేటి ఆదివాసి యువకులు మహిళలు ఉద్యోగులు అందరూ ఆదివాసి ఉద్యమాలను బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అలం ప్రభాకర్, తుపాకుల గూడెం సర్పంచ్ కోరం సూర్యనారాయణ, కొమరం భీమ్ ఆర్థిక కమిటీ అధ్యక్షుడు పీర్ల శ్రీనివాసరావు, పేర్ల కేశవరావు, ఆలం రాంబాబు. నల్లబోయిన సమ్మయ్య, యాలం మురళి. నాగేష్, బొగ్గు బాబు, మహేష్ నాగేష్ పాల్గొన్నారు.

# పారదర్శకంగా గృహలక్ష్మి పథకం



**ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త**

ఏటూరునాగారంలో పార్టీ కార్యలయంలో ములుగు జెడ్పీ పర్సన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ..జిల్లాలో గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని ములుగు జడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. బుధవారం ఆమె ఏటూరునాగారం మండల కేంద్రంలోని పార్టీ కార్యలయంలో స్థానిక మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఏటూరునాగారం గ్రామానికి చెందిన బికీర్తి,భర్త నాగరాజు అనే యువతికి రూ.60,000 సీఎం సహాయనిది చెక్కును పంపిణీ చేశారు. అనంతరం బూటారం గ్రామ ప్రజలు దయ్యాల వాగు, జంపన వాగు ద్వారా ప్రతీ వర్షా కాలంలో ఎదుర్కొంటున్న సమస్యలను వినతి పత్రం ద్వారా ఆమె దృష్టికి తీసుకురాగా విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యకు శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని ఆమె వారికి హామి ఇచ్చారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ గృహలక్ష్మి ఒక నిరంతర ప్రక్రియ అని ములుగు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యురాలు ఎండి వలియాబీసలీం, ఎంపిపి అంతటి విజయం, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, అల్లి శ్రీనివాస్, కమ్మరిచంద్రబాబు, ఈసం స్వరూప, వావిలాల రాంబాబు, దన్నపనేని కిరణ్, కాళ్ల రామకృష్ణ, రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ, కావిరి చిన్నికృష్ణ, చింతగూడెం సర్పంచ్ దుర్గం నారాయణ, కొండాయి చిన్ని, పాలకుర్తి విజయ్, అల్లముల చంటి, కొండగొర్ల తిరుపతి, సోదరి రమేష్, సోయం కమల, సత్యక్క, మందపెల్లిచంద్రం, అంగాల వీరన్న, మరియు తదితరుల పాల్గొన్నారు.

# అమ్మవారి బోనాలతో సందడి చేసిన చిన్నారులు



**గార్ల, ఆగష్టు9 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో బుధవారం మండల ప్రజలు ముత్యాలమ్మ బోనాలు సమర్పించే కార్యక్రమంలో భాగంగా స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో చిన్నారులు అమ్మవారికి బోనాలతో సంబురంగా సందడి చేశారు. విద్యాలయంలోని విద్యార్థినీలు తల్లిదండ్రుల అనుమతితో ఉపాద్యాయురాలు సహకారంతో వివిధ రంగుల చీరలను ధరించి అమ్మవారికి బోనం తయారు చేసి బోనం కుండకు పసుపు అద్దికుంకుమతో బొట్లు పెట్టి వేపమండలతో అలంకరించి ఆవరణంలో సంబరాలు చేశారు. దీనికి తోడు అమ్మవారి వేషధారణ, పోతురాజుల వేషధారణలు కార్యక్రమానికి విశేష ం సంతరించుకొని చూపరులను ఆకట్టుకుంది. తయారు చేసిన బోనాలను అమ్మవారికి సమర్పించినట్లుగా చేసి కోలాటాలు, అమ్మవారి పాటలకు డ్యాన్సు లు వేసి సందడి చేశారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి, ప్రిన్సిపాల్ పసుపులేటి రమేష్, ఉపాద్యాయులు బాలరాజు, మునీర్, శ్రీనివాస్, ఉపేందర్, రవికృష్ణ, భాస్కర్, నర్సయ్య, కార్తికేయ, రహమతున్నిసా, సంధ్య, శారధ,రేణుక, సమీన, షహనాజ్, లలిత, అస్మజెబినా, విద్యార్థులు, తదితరులున్నారు.

## చెన్నారావుపేటలో మహేష్‌బాబు జన్మదిన వేడుకలు



**చెన్నారావుపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో బుధవారం సినీ హీరో మహేశ్‌బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు గొడిశాల స్వామి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో అభిమాన సంఘం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం, శ్రీనివాస్, బిక్షపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ వార్త విలేకరికి ఆర్థిక సహాయం



**నర్సంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త**

దుగ్గొండి మండల వార్త విలేకరికి విధులు నిర్వహిస్తున్న సూత్రపు భాస్కర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. బుధవారం విషయం తెలుసుకున్న రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మినారాయణ, స్థానిక సర్పంచ్ మోడెం విద్యాసాగర్, ఎంఈవో చదువుల సత్యనారాయణరావు, మందపల్లి హెడ్మాస్టర్ కర్ణకంటి రామ్మూరి, దుగ్గొండి హెడ్మాస్టర్ ప్రవీణ్‌కుమార్, దుగ్గొండి మండల పిఆర్‌టియు అధ్యక్ష కార్యదర్శులు పరుపాటి సుధాకర్‌రెడ్డి, రవికిరణ్‌లు బాదితున్ని పరామర్శించి రూపాయలు 10వేల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు వారు పేర్కొన్నారు.

## ఇక్కడ్త్ర డెనేజీలు మురికికూపాలు !

### -రోడ్డు చెత్త తొట్టిలు !

### పరకాల పురపాలక సంఘం సొగసుచూడతరమా!



**(పరకాల-ప్రభాతవార్త)**

పరకాల పురపాలకంలో పట్టణ సొగసుచూడతరమా? పట్టణంలోని డ్రైనేజీ మురికి కూపాలుగా వర్ధిల్లుతున్నాయి.శిథిలమైపోయిన ఆ డ్రైనేజీల్లో తీసిన బురద రహదారులపై వేయడంతో రోజుల తరబడి అది మురిగిపోయి దోమల రాజ్యాంగ విలసిల్లుతున్నాయి.ఇక్కడ రోడ్లే చెత్త తొట్టిలుగా మారుతున్నాయి.ఇటీవల 10 రోజుల పాటు కురిసి అల్పపీడన వర్షాలకు పరకాల పురపాలకం మురికి కూపంగా మారింది.ఆ డ్రైనేజీలలో మురికి నీటి ప్రవాహం జరుగని పరిస్థితులు నెలకొన్నాయి.గుంటల్లో మారిన డ్రైనేజీలోని మురికిని తోడి రోడ్డు మీద వేయడం వారం రోజులు దానిని తొలగించకపోవడం ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ నుంచి జయడిలక్స్(సిఎస్ఐ రోడ్డు) పరిధిలోని 22వ కౌన్సిలర్ ఆ రోడ్డు డ్రైనేజీగా మారడంలో సైడ్ కాల్వలో పేరుకుపోయిన పూడికను పారిశుధ్య కార్మికులతో తొలగించడం గమనార్హం.అలా తొలగించి బురద రోడ్డు మీద వేసి ఇప్పటివరకు తొలగించకపోవడం గమనార్హం.పరకాల పురపాలకంలో పారిశుధ్యం అస్తవ్యస్తం.వరద ధాటికి పలు ప్రాంతాలు అపరిశుభ్రతకు గురయ్యాయి.అసలే సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న కాలంలో నివారణ చర్యలు చేపట్టడంలో పురపాలక సంఘం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.కనీసం పిచ్చి మొక్కలను తొలగించడం గానీ, పార్కింగ్, బ్లీచింగ్ ఫౌడర్ చల్లడం లాంటివి చేపట్టడం లేదని అంటున్నారు. ఇప్పటికే పలువురు జ్వరాల బారినపడి ఆసుపత్రుల్లో చేరుతున్నారు. పురపాలక సంఘానికి చలనం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# నేరాలు-దారుణాలు

## దయసంఘాల ర్యాలీని విజయవంతం చేయాలి



**నల్లబెల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

దయ సంఘాల పోరాట సమితి యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో ఈ నెల 12న జరిగే ర్యాలీ, ధర్నాలను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి నాయకులు సయ్యద్ అబ్దుల్ రావూఫ్, నాంపెల్లి రాజయ్య, కందుల గోవర్ధన్, బయ్య అర్జున్‌సాగర్, చేపూరి రవీందర్, రమేష్, యాదగిరి, నీలిమ, ఊర్మిళ, రాధికలు కోరారు. ఈ సందర్భంగా ర్యాలీకి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పీఆర్సీ కమిటిని వెంటనే నియమించాలని, జులై 1 నుండి మధ్యంతర బృతి మంజూరి చేయాలని పదోన్నతులు వెంటనే చేపట్టి పనికి తగ్గ వేతనాన్ని ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి పర్మినెంట్ చేయడంతో పాటు 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామి మేరకు 5571 హెచ్‌ఎం పోస్టులను వెంటనే మంజూరి చేయాలని సిపిఎస్‌లను రద్దు చేయాలని 398 స్పెషల్ టీచర్లకు నోషల్ ఇంక్రిమెంట్ మంజూరి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ధర్నా, ర్యాలీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయ లోకం విజయవంతం చేయాలన్నారు.

## గుండ్లపహాడ్ బిఆర్ఎస్ అద్యక్షుడిగా భగీరథ రావు



**నల్లబెల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ గుండ్లపహాడ్ గ్రామ అద్యక్షుడిగా కల్వాల భగీరథరావును ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు క్లస్టర్ ఇంచార్జి మామిండ్ల మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం గుండ్లపహాడ్ గ్రామ కమిటి ఎన్నుకోవడం జరిగిందన్నారు. ప్రధాన కార్యదర్శిగా బైరుపాక సుధాకర్, యువజన సంఘం అద్యక్షునిగా గన్నారం అఖిల్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్‌లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసుల దినోత్సవ వేడుకలు



**నర్సంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త**

పట్టణంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌజ్ నుండి పాకాల సెంటర్ వరకు నర్సంపేట డివిజన్‌లోని అన్ని మండలాల ఆదివాసులు ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా ఆదివాసుల సాంస్కృ విధానంలో డప్పు వాయిద్యాలతో మహిళలు పురుషులు ర్యాలీ కొనసాగిస్తూ కొమురం భీమ్ విగ్రహానికి పూలమాల సమర్పించి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వాసం కుమారస్వామి మాట్లాడుతూ ఆదివాసుల కుటుంబానికి ప్రభుత్వం నుండి హక్కులు చట్టాలు గుర్తింపు చేయాలి. ఆదివాసుల హక్కుల పోరాట సహిదా నాయకులు కొమురంభీం ఆశయాలు నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గెట్టు పాపయ్య, జగ్గ రాజు, విప్పస్వామి, కల్తీ ఎల్లయ్య, ఈసం నర్సింహారావు, మల్లెల సాంబయ్య, నాగేశ్వరరావు, దనసరి అంజయ్య, తడక రాజు, రామ్‌చందర్, బ్రహ్మయ్య, మోహన్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



**కాటారం, ఆగష్టు 9, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను ఎగుర వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి వెన్నముకలాంటిదన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర, దేశ స్థాయి వరకు అన్ని వర్గాల యువతకు రాజకీయ పరంగా ఎదగడానికి తొలిమెట్టు యూత్ కాంగ్రెస్ అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో ఇరు ప్రభుత్వాలని అధికారం నుండి తొలగించి కాంగ్రెస్ పార్టీని అధికారం చేపట్టేలా ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ నాయకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి పరిపాలన గ్రామగ్రామనా ప్రజల దృష్టికి తసీఉకెళ్లి కేసిఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించి బుద్ధి చెప్పాలని తెలిపారు. రానున్న రెండు మూడు నెలల్లో ఎన్నికలు జరుగనున్నాయని, కావున ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్, నిరుద్యోగ డిక్లరేషన్ ఇప్పటికే విడుదల చేయడం జరిగిందన్నారు. ఇలాంటి పథకాలన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మేడిపల్లి కిరణ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంత్రి నరేష్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కర్క ఉమాశంకర్, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, శంకరాంపల్లి, ఒడిపిలవంచ సర్పంచ్‌లు అంగజాల అశోక్ కుమార్, కోడి రవికుమార్, నాయకులు చీమల రాజు, కొట్టె ప్రభాకర్, గడవేన దేవేందర్ యాదవ్, చీకట్ల సిరోజ్ గౌడ్, కాసగోని శశి, జాడీ రాజేష్, హైమద్, సంపత్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన పారా మెడికల్ విద్యార్థులు

-తరగతుల నిర్వాహణ లేదంటూ ఆందోళన

-పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన రాస్తారోకో

**కాటారం, ఆగష్టు 9, ప్రభాతవార్త**

పారా మెడికల్ విద్యార్థులు రోడ్డెక్కి నిరసించిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. గత రెండు, మూడు సంవత్సరాల నుండి తమకు తరగతులు నిర్వహించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి సౌకర్యాలు కూడా కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడూ ఎవరి మేనేజ్‌మెంట్ ఉంటుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. కళశాల నిర్వాహకులు రెండు రోజుల్లోగా యధావిధిగా తరగతుల నిర్వాహణ జరుగుతుందని, గతంలో కొన్ని సమస్యల మూలంగా సమస్యలు తలెత్తయాని, ప్రస్తుతం అలాంటి వాటికి తావు లేదని చెప్పారు. పారా మెడికల్ విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ విద్యార్థి విభాగం నాయకులు మద్దతు తెలిపారు. ప్రధాన రోడ్డుపై కూర్చొని తమకు న్యాయం చేకూర్చాలని విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ



విద్యార్థి యూనియన్ నాయకులు ధర్నా, రాస్తారోకో చేయడంతో కొంతమేర ఉధృతంగా మారింది. దీంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. ట్రైనీ ఎస్ఐ కె.ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేసి ధర్నాను విరమింపజేశారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు




**కాటారం, ఆగష్టు 9, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శి దయ్యం వినోద్ జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడారు. అదివాసీ అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న మాడను ఎత్తివేశారన్నారు. కనీసం జిల్లాలో డిటీడీఓ కార్యాలయం లేకపోవడం అత్యంత బాధకరమని అన్నారు. వెంటనే జిల్లాలో ఐటిడిఏ, డిటిడిఓ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మద్దులపల్లి సర్పంచ్ గుండపు రమేష్, తైనేని సతీష్, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తడండ్ల శ్రీను, బెల్లం శరత్, పోలం చిన్న రాజేందర్, బచ్చుల కిరణ్, పెండారి స్వామి, ఓనేని మధుసూదన్, కాపుల సారయ్య, కాపుల విజయ్, పిట్టల రమేష్, బెల్లంకొండ రాజు, మేకల నరేష్, పోలం సమ్మయ్య, బచ్చుల హరి, పెండరీ సమ్మయ్య, ఇనుముల సమ్మయ్య, చంద్రయ్య, కోడి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## యామన్‌పల్లిలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**మహముత్తారం, ఆగష్టు 9, ప్రభాతవార్త**



మహముత్తారం మండలంలోని యామన్‌పల్లిలో బుధవారం ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కొమురంభీం విగ్రహానికి నాయకపోడ్ సేవా సంఘం మండల అధ్యక్షుడు రామినేని వెంకట్రాజం, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంమచంద్రం, తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గొరిగె కిరణ్‌ల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించిన అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జల్ జమీల్ జల్ జంగిల్ కోసం పోరాటం చేసిన మహనీయుడు కొమురంభీం అని వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో నాయకపోడ్ సేవా సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి బైరి కొమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బెల్లంకొండ పోచయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, ఆదివాసీ నాయకులు చేద రాజబాబు, గందె లస్మయ్య, రామినేని రఘుపతి, అనప వెంకటయ్య, పిల్లి నాగయ్య, బద్ది రాజయ్య, ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్, బొబ్బిలి రాజు పాల్గొన్నారు.

## రాజ్యాధికార సాధన కోసం తరలిరావాలి

**పరకాల, ఆగస్టు 9, ప్రభాతవార్త**

రాజ్యాధికార సాధన కోసం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 13న కోరుట్లలో పద్మశాలి రాజకీయ యుద్ధబేరి సభ నిర్వహిస్నుత్నట్లు పద్మశాలి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు చందా మల్లయ్య, ఉపాధ్యక్షుడు కృష్ణారావు పేర్కొన్నారు. బుధవారం పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు దాసరి బిక్షపతి అధ్యక్షతన స్థానిక కొండా లక్ష్మణ్‌బాపూజి విగ్రహం ఎదుట పద్మశాలి రాజకీయ యుద్ధబేరి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రాజ్యాధికార సాధన కోసం పద్మశాలీలు సంఘటితంగా ముందుకు ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గద్దె శంకరయ్య, రమేష్, రాజు, సదానందం, శంకర్, సర్వేషం, రమేష్, అజయ్ పాల్గొన్నారు.

## బోదెకాలు పేషంట్ల కిట్స్ పంపిణి



**గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త**

మండలంలోని తీగలవేణి ఎ ి ా ఎ ా చ ్ స ి పరిధిలోని గ్రామాల నుండి నమోదై ఉన్న బోదె కాలు పేషెంట్లకు ఎంఎండిపి కింద ప్రభుత్వం అందజేసిన సామాగ్రి కిట్లను బుధవారం పంపిణి చేసారు. పిహెచ్‌సి పరిధిలోని మొత్తం 54 మందికి ఈ కిట్స్‌ను డిఎంహెచ్‌ఓ అంబరీష చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగిందని పిహెచ్‌సి వైద్యాధికారి రాంబాబు తెలిపారు. ఐదు రకాల వస్తువులతో కూడిన ఈ కిట్లలో బకెట్, మగ్గు, టవల్, సోప్, యాంటీ ఫంగల్ క్రీంలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఓ మాట్లాడుతూ వైద్యఆరోగ్య రంగంపై ప్రభుత్వం ప్రత్యేక ధృష్టి సారించి అవసరమైన అన్ని కార్యక్రమాలు అమలు చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శైలజ, సబ్‌యునిట్ అధికారి శ్రీనివాసరావు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## యుఎస్‌పిసి నిరసన కార్యక్రమాలకు తరలిరావాలి



**గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త**

అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యల సాధన కొరకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి ఆధ్వర్యంలో ఈనెల 12న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరపతలపెట్టిన నిరసనలు, ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్దెత్తున తరలిరావాలని ఆ సంఘ ప్రతినిధులు కోరారు. ఈమేరకు గూడూరు, తీగలవేణి ఉన్నత పాఠశాలల్లో ధర్నా వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్‌సి, ఐఆర్, సిపిఎస్ రద్దు సమస్యలతో పాటు ఎన్నికల కోడ్ వచ్చే లోగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో యుఎస్‌పిసి రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు హరిశంకర్, భీముడు, పొదెం కాంతారావు, చీర

## మృతుని కుటుంబానికి బలరాంనాయక్ పరామర్శ



**గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త**

గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన యువకుడు నాగెల్లి సందీప్ అనారోగ్యంతో హఠాన్మరణానికి గురి కాగా బుధవారం మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ ఆ యువకుడి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. సందీప్ మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబానికి రూ.5వేలు ఆర్థికసాయమందించారు. యువకుడి అకాల మరణం భాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, కార్యదర్శి శ్రీపాల్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కత్తి స్వామి, యాకుబ్‌పాషా, రసూల్, చంటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కల్వల గ్రామంలో నల్లబెల్లం పట్టివేత



**కేసముద్రం, ఆగస్టు 9, ప్రభాతవార్త**

మండలంలోని కల్వల గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న 28 కి ్వంటాళ్ల నల బెల్లం, 50 కేజీల పటికను పట్టు కున్నట్లు ఎస్ఐ కోగిల తిరుపతి తెలిపారు. కల్వల గ్రామంలో బుధవారం వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఈ అక్రమ రవాణా వెలుగు చూసిందన్నారు. అశోక్ లేలాండ్ వాహనంలో ఈ నల్లబెల్లం, పటిక తరలిస్తున్నారని, దీని విలువ రూ.2.85 లక్షలు ఉంటుందన్నారు. బెల్లం, పటిక, వాహనం సీజ్ చేసి రవాణాకు భాధ్యులైన ఎండి అమీర్, మునికుంట్ల నరేష్, అజారొద్దీన్‌లను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలో సిబ్బంది రాఘవ, రాజు, బాబు, సత్యం పాల్గొన్నారు.

# ఆరె కులస్తులకు సముచిత న్యాయం కల్పించాలి

**- పరకాలలో నాగుర్ల వెంకన్నకు టికెట్ ఇవ్వాలి**

**ప్రభాతవార్త- హన్మకొండ:**
ఆరె కులస్తులకు సముచిత న్యాయం కల్పించాలని, చత్రపతి శివాజీ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఆరెకుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మోటె చిరంజీవి అన్నారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఆరె కుల విద్యావంతుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 23 జిల్లాలలో ఆరె కులస్తులు అధిక సంఖ్యలో ఉన్నారని అన్నారు. 20 నియోజకవర్గాలలో 20వేల పైచిలుకు ఓట్లతో ఆరె కులస్తులు ఉన్నారని, ఒక పార్టీ నుండి అభ్యర్థి గెలవాలంటే ఆరె కులస్తుల ఓట్లు



అతి ప్రాధాన్యం అని అన్నారు. గెలుపు ఓటములను శాసించేది ఆరెకుస్తుల ఓట్లే అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో 2001 నుండి పనిచేస్తున్నటువంటి నాగుర్ల వెంకటేశ్వర్లుకు పరకాల టికెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఇస్తానని ఇవ్వలేదని, మొన్న మేయర్ కూడా ఇస్తానని చివరి వరకు ఇవ్వలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆరెలపై ఇంత కక్ష ఎందుకని కేసిఆర్‌కి విజ్ఞప్తి చేశారు. పార్టీని నమ్ముకొని పార్టీ జెండాలు మోనిసనటువంటి వారిని పార్టీ పక్కన పెడుతుందని అన్నారు. కండువాలు మార్చుకొని ఇతర పార్టీల నుండి వచ్చినటువంటి వారికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. చట్ట సభల్లో ఆరె కుస్తులకు ప్రాధాన్యతన ఇవ్వాలని ఆరె కులస్తులలో జిల్లాలో ఉన్నటువంటి విద్యార్థి, ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరెకుల విద్యావంతుల వేదిక సలహాదారు పేర్వాల లింగమూర్తి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇంగే రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలె కృష్ణ, జిల్లా నాయకులు గైకాడి స్వామి, అశోక్, యుగేందర్, నాగరాజు, అంబీరు శ్రీకాంత్, మోహన్, రాజేంద్రప్రసాద్, ప్రశాంత్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, కర్షక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**ప్రభాతవార్త- హన్మకొండ:**
కార్మిక, కర్షక హక్కులను కాలరాస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ కార్మిక లోకం నిర్వహించిన మహాధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి కేవలం కార్పొరేట్ సంస్థలు, బడా పారిశ్రామిక వేత్తలకు తొత్తుగా వ్యవహరిస్తుందని అన్నారు. 9 ఏళ్లలో బిజెపి ఏనాడు కార్మికుల కర్షకుల పక్షనా నిలిచింది లేదని అన్నారు. కార్మికుల పనిగంటలు పెంచుతూ బిజెపి ప్రభుత్వం చేసిన నల్ల చట్టాలు కేవలం అంబానీ, ఆదానిల మేలుకోసమేనని తెలిపారు. శ్రమ, శక్తి, కష్టాన్ని నమ్ముకొని పనిచేసేవారు కార్మికులు, అలాంటి కార్మికుల వారి శ్రమను బిజెపి ప్రభుత్వం దోపిడి చేస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను అమ్ముతుంది. రైల్వే ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, గ్యాస్ కంపెనీలను ప్రైవేటు పరం చేసి లక్షల కార్మిక కుటుంబాలకు రోడ్డుమీదకి తెస్తోందన్నారు. కేంద్రం ఇప్పటికైనా కళ్లు తెరవాలని నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను



ప్రైవేటీకరణను ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందరరాజ్‌యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్మిక నాయకులు పుల్ల శ్రీనివాస్, బిఆర్‌టియు నాయకులు నాయిని రవి, మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ముగిసిన తొలిమెట్టు శిక్షణ తరగతులు



**పర్వతగిరి, ఆగస్టు 9, ప్రభాతవార్త**
మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాంశాలల ఉపాధ్యాయులకు ఆరు రోజుల పాటు నిర్వహించబడిన తొలిమెట్టు శిక్షణ తరగతులు నేటితో ముగిశాయని పర్వతగిరి మండల నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి తెలిపారు. ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న అంశాలపై ఉపాధ్యాయులందరు తరగతి గదుల్లో అమలుపరిచి విద్యార్థులు సులభమైన రీతిలో నేర్చుకొనుటకు తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిఎస్ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎండి.జలీల్, ఆర్‌పిలు శ్రీనివాస్, శ్రీదేవి, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది శిల్ప, జయరాజ్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలు హరితహార మొక్కలను నాటాలి

**పర్వతగిరి, ఆగస్టు 9, ప్రభాతవార్త**
గ్రామ పంచాయతీలు హరితహారం మొక్కలు వారి వారి టార్కెట్‌ను సాధించాలని అడీషనల్ డీఆర్డీఏ వసుమతి అన్నారు. బుధవారం పర్వతగిరి మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధిహామి సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణకు హరితహారంలో భాగంగా గ్రామ పంచాయతీలు టార్గెట్ వారిగా మొక్కలను త్వరితగతిన నాటాలన్నారు. పండ్ల తోటల పెంపకం కొరకు ప్రతి గ్రామపంచాయతీలో పది ఎకరాల వరకు లబ్ధిదారులను గుర్తించాలని ఎంపిడివో చక్రాల సంతోష్‌కుమార్ అన్నారు. గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య పనులు, నిరంతరము కొనసాగాలని, ఎంపివో పాక శ్రీనివాస్, అన్నారు. ఈ సమావేశంలో అడీషనల్ డీఆర్డీవో వసుమతి, ఎంపిడివో సంతోష్‌కుమార్, ఎంపివో పాక శ్రీనివాస్, ఏపివో సుశీల్‌కుమార్, ఈసీ రాజు, టీఏలు పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## జీవ వైవిధ్యంపై అవగాహన

**పరకాల, ఆగస్టు 9, ప్రభాతవార్త**



జీవ వైవిధ్య మండలి ఆధ్వర్యంలో జీవ వైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యులకు జీవ వైవిధ్యం అవగాహన కార్యక్రమం జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ కమిషనర్ శేషాంజన్‌స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్డాఉతూ మానవ మనుగడకు జీవ వైవిద్యం అత్యంత ఆవశ్యకమైన ప్రకతి ప్రసాధించిన జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. వైవిద్యం కలిగిన అనేక జీవ, వృక్ష జాతులు కలిసి మనుగడ సాధించడమే జీవవైవిధ్యం అన్నారు. ఆహారం , ఆరోగ్యం వంటి పలు రకాల అవసరాల కోసం మానవుడు జీవవైవిధ్యంపై ఆధారపడి మనుగడ సాగిస్తున్నాయన్నారు. పట్టణీకరణ, పారిశ్రామీకరణ, యాంత్రీకరణ వంటి పలు కారణాల వలన జీవ వైవిద్యానికి నష్టం కలుగుతుందని జీవ వైవిద్య పరిరక్షణ కోసం ప్రభుత్వం పలు చట్టాలను అమలు చేస్తోందన్నారు. జీవ వైవిద్యంలో సమతుల్యత దెబ్బతింటే దాని పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని చైర్మన్, కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, జీవవైవిద్య సభ్యులు చందుపట్ల సుజాత, సాయి, తిరుపతిరెడ్డి, పసుల లావణ్య రమేష్,మార్క ఉమాదేవి రగుపతిగౌడ్, పాలకుర్తి గోపి తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ వార్త

## నవభారత నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి



**ప్రభాతవార్త- హన్మకొండ:**
స్వాతంత్ర్య పోరాట యోధులను స్మరిస్తూ నవభారత నిర్మాణంలో భాగస్వామ్యం కావడమే మనం వారికి అర్పించే ఘన నివాళ అని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. ఆజాదికా అమృతోత్సవంలో భాగంగా ఆగస్టు 9 నుండి 30 వరకు నా మట్టి నా దేశం కార్యక్రమం నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ కేంద్ర శాఖ నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా బుదవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని బిజెపి జిల్లా కార్యాలయంలో క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా ధైర్యవంతులను/వీరులను స్మరించుకుంటూ మాజీ సైనికులను రావు పద్మ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల భరత్‌గౌడ్, మాజీ సైనికులు హరిబాబు, యువమోర్చా నాయకులు పవన్, శ్యాం, శ్రీకాంత్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి కళాక్షేత్రం నిర్మాణంపై సీఎం కేసిఆర్ ప్రత్యేక దృష్టి

**- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

**ప్రభాతవార్త- హన్మకొండం**



కాళోజి కళాక్షేత్ర కాళోజి ఖ్యాతిని తెలిపేలా నిర్మాణం ఉండాలని సీఎం ప్రత్యేక దృష్టి ఉందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బుదవారం కాళోజి కళాక్షేత్ర నిర్మాణ పనులపై కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ ఆధ్వర్యంలో కాళోజి కళాక్షేత్రం వద్ద ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళోజి కళాక్షేత్ర నిర్మాణ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కాళోజి ప్రాముఖ్యత, విశిష్టత చరిత్ర తెలిపేలా నిర్మాణ పనుల్లో ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. కళాక్షేత్రం నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆడిటోరియం, నిర్మాణంలో అత్యున్నత ప్రమానాలు సాధించాలని తెలిపారు. ఆ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, కూడా సీపీవో అజిత్‌రెడ్డి, డీఈఈ రఘునంధన్‌రావు, కాళోజి ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసరావు, నిర్మాణ బాద్యులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.3క్షలు ఇల్లుకు.. మూడు రోజుల గడువా?!

**బిజెపి పట్టణ అద్యక్షుడు మార్త బిక్షపతి**

**పరకాల ఆగస్టు 9, ప్రభాతవార్త**
లక్షలాది మంది పేదల కాంక్ష గృహలక్ష్మి పథకంకు కేవలం మూడు రోజుల గడువేనా అంటూ బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ప్రశ్నించారు. మద్యం షాపుల టెండర్లకు 15 రోజుల సమయం ఇచ్చారని, గృహలక్ష్మి పతకానికి మాత్రం మూడు రోజుల గుడవు ఇవ్వడమేమిటని విస్మయం వ్యక్తం చేశారు. 9 సంవత్సరాలుగా పేదలకు ఇల్లు కట్టించాలనే ఆలోచన లేని సర్కారుకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణలో రావడంలో అంతర్యమేమిటని విమర్శించారు. దరఖాస్తులకు కుల, నివాస, ఆదాయ దృవీకరణ పత్రాలు, జత చేయాలంటే వారానికి పైగా సమయం పడుతుందని తెలిపారు.ఆ వాటిలో నిమిత్తం లేకుండా నిరుపేదలు ఇచ్చిన దరఖాస్తులు తీసుకొని ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇచ్చి పట్టాలు అందించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.3లక్షలతో ఇల్లు నిర్మాణం జరుగుతుందా అని ప్రశ్నించారు. పేదలు వేసుకున్న గుడిసెలకు అనుమతి ఇవ్వాలని దళిత, బీసీ, మైనార్టీ బందులను గ్రామ సభల ద్వారా ఎంపిక డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకానికి మహిళలు మాత్రమే అర్హులని, భర్త పేర ఉంటే రాదన్న ఆంక్షలు ఎందుకు అన్నారు. ఎవరి పేరున భూమి ఉన్న వారికే గృహలక్ష్మి వర్తింపజేయాలని బిక్షపతి అన్నారు.

### ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయని ప్రభుత్వంపై

# కోర్టులు సుమోటో కేసులు పెట్టాలి

**-మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**



**నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**

తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయకుండా కొత్త కొత్త పథకాలతో పుట్టుకు వస్తూ ప్రజల ఓట్లు దండుకుంటున్నారని గతంలో ఇచ్చిన హామీల విఫలంపై కోర్టు సుమోటగా భావించి ప్రభుత్వంపై పార్టీ ఎమ్మెల్యే బిజెపి నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమలు సాధ్యం కాని మోసపూరిత వాగ్ధానాలతో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మళ్లీ మోసం చేయాలని చూస్తోందని బిజెపి రాష్ట్ర నాయకులపై వారు మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో కేసిఆర్ కుట్రతో కూడిన వాగ్ధానాలను ప్రజలు ఎక్కడ మోసపోతారో అని భయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతే ప్రజలను మోసం చేసినట్లు కాదా అని ప్రశ్నించారు. ఈ విషయమై సుప్రీంకోర్టు, హైకోర్టులు సుమోటోగా కేసులు స్వీకరించి ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలని అభ్యర్తించారు. బిఆర్ఎస్ పాలనతో ఆర్థికాభివృద్ధి యువత భవిష్యత్ నిర్వీర్యమైపోయిందని, ప్రజల భవిష్యత్తు దృష్ట్యా న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 26 ఏప్రిల్ 2014 స్టేషన్ ఘనపూర్ ఎన్నికల ప్రచార సభలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని వాగ్ధానం చేసి నెరవేర్చలేదన్నారు. డిసెంబర్ 2, 2018 నాగర్ కర్నూల్ లో గృహ నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తామని నమ్మబకలికారని, ఆ తరువాత మొన్న రూ.3లక్షలు ఇస్తామని చెప్పి దగా చేశారని ఆరోపించారు. మూడు రోజుల్లో దరఖాస్తు చేసుకోమని చెప్పి ఆ తరువాత నిరంతర ప్రక్రియ కొనసాగుతుందంటూ మంత్రి ప్రశాంత్‌రెడ్డి కొత్త పాట అందుకున్నారని అన్నారు. ఆగస్టు 19, 2014లె సమగ్ర కుటుంబ సర్వే అంటూ హడావిడి చేసి జనాలను వెర్రి పప్పలు చేశారని మండిపడ్డారు. బీసీలకు లక్ష రూపాయలు రుణం, దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు, గిరిజనబంధు, హామీలన్ని గాలిక కొట్టుకుపోయారన్నారు. ఇకనైనా ప్రజలు కళ్లు తెరిచి వాస్తవాలను గ్రహించి మళ్లి మోసపోవద్దని ప్రజలను ఆభ్యర్థించారు. ఈ విషయమై న్యాయ నిపుణులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మేధావులు, స్పందిచంఆల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, జిల్లా కార్యదర్శి రేసు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, కూనమల్ల పృధ్వీరాజ్, సందీప్, పిట్టల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

---

# పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

**-ఎంఈఓ చదువుల సత్యనారాయణ**

**దుగ్గొండి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని ఎంఈఓ చదువుల సత్యనారాయణ అన్నారు.దుగ్గొండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 5 రోజులుగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, ఇంగ్లీష్ సబ్జెక్టులపై ఎఫ్ఎల్ఎన్ శిక్షాణ తరగతులను నిర్వహిస్తున్నారు.ఈ శిక్షాణ తరగతుల ముగింపు కార్యక్రమం బుధవారం సాయంత్రం జరిగింది.ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక ఎంఈవో చదువుల సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న శక్తులను వెలికితీయడం ,విద్యా ప్రమాణాల పెంపు,గుణాత్మక మార్పు, కనీస సామర్థ్యాలను సాధించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్(ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని అందుకుగాను ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.శిక్షణా తరగతుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను,మెళకువలను తమ పాఠశాలల్లోని విద్యార్థులకు బోధించి,మెరుగైన ఫలితాలను సాధిచాలని,వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక



శ్రద్ద తీసుకోవాలన్నారు.ఈ శిక్షణా శిబిరంలో ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి ఎస్ వెంకటేశ్వర్లు, దుగ్గొండి,నాచినపల్లి కాంప్లెక్స్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్లు ప్రవీణ్ కుమార్, దుర్గాప్రసాద్, రిసోర్స్ పర్సన్లు శ్రీనివాస్, సుల్తానా బేగం, నరసింహులు, కైలాసం, రామ్మోహన్, నవీన్ గౌడ్,సిబ్బంది పాల్గొన్నారు.

---

# వివిధ రూట్లో విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి



**నర్సంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త**

వివిధ రూట్లో విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని బుధవారం నర్సంపేట డిపో ఎదుట ధర్నా చేసి అనంతరం ఏబిఎస్ఎఫ్ పిడిఎస్‌యు సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్టీసీ మేనేజర్‌కి వినతిపత్రం అందించారు. అనంతరం ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ పిడిఎస్‌యు జిల్లా నాయకులు కొమ్ముక రవి మాట్లాడుతూ వివిధ మండలంలోని వివిధ గ్రామాలలో ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ బీ ఫార్మసీ చదువుకునే విద్యార్థులు బస్ పాస్ సౌకర్యంతో నర్సంపేట ప్రాంతాలకు వచ్చి వెళుతున్న తరుణంలో విద్యార్థులకు కొత్తగూడెం వయా నర్సంపేట మరియు నెక్కొండ టు నర్సంపేట గూడూరు టు నర్సంపేట కమ్మపెల్లి టు నర్సంపేట ములుగు టు నర్సంపేట కొత్తగూడెం ముస్లిం రూట్లో ఉదయం 8 గంటల 30 నిమిషాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం వలన విద్యార్థులు సకాలంలో వారి వారి కళాశాలలకు నిర్ణీత సమయంలో చేరుకొని విద్యను అభ్యసిస్తారు అన్నారు.నిర్ణీత సమయంలో బస్సు రాకపోవడం వలన విద్యార్థులు ప్రైవేట్ వాహనంలో డబ్బులు చెల్లించి కళాశాలకు వచ్చే పరిస్థితి ఉందన్నారు.ఇట్టి సమస్యలపై నర్సంపేట మేనేజర్ సానుకూలంగా స్పందించి విద్యార్థులకు నిర్ణీత ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దు, శ్రీకాంత్, ప్రణయ్, ప్రసాద్, రఘు, తేజ, కృష్ణ, సాల్మన్, రవీందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

---

# కోర్టు తీర్పు వచ్చాక అవిశ్వాస ప్రక్రియ

**చెన్నారావుపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త**

కోర్టు నుండి తుది తీర్పు వచ్చాకే అవాశ్వాస ప్రక్రియ తిరిగి చేపడుతామని అధికారులు పేర్కొన్నారు. చెన్నారావుపేట ఎంపిపిపై బుధవారం అవిశ్వాసం జరగాల్సి ఉంది. దీనిపై ఇప్పటికే ఎంపిపి హైకోర్టును ఆశ్రయించగా కోర్టు తాత్కాళిక స్టేను జారీ చేసిందని ఆర్డీవో విలేకరులకు వివరించారు. ఇట్టి స్టే కొట్టివేయడం కోసం తిరిగి తాము ప్రభుత్వం నుండి న్యాయ సలహా తీసుకుంటున్నామన్నారు. అలాగే తమవంతుగా కోర్టులో రిట్‌పిటీషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఎలాంటి తీర్పు రాలేదన్నారు. కోర్టు పరిధిలోనే తుది తీర్పుకు లోబడే తిరిగి అవాశ్వస ప్రక్రియ కొనాసాగుతుందన్నారు.

**మండల పరిషత్‌కు చేరుకున్న ఎంపిటిసిలు..**

కాగా గతంలో అందించిన నోటీసులతో అధికార పార్టీ ఎంపిటిసి సభ్యులు మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. అవిశ్వాస



ప్రక్రియ కొనసాగుతుందని 11 మంది సభ్యులు సమావేశ హాల్లో కూర్చున్నారు. ప్రస్తుతం అవిశ్వాసంపై స్టే ఉన్నందున అవిశ్వాసం జరుగదని అధికారులు చెప్పడంతో వారంతా వెల్లిపోయారు.

---




## గృహలక్ష్మి దరఖాస్తుకు ప్రభుత్వం గడువును పొడగించాలి

**-జనసేన నియోజకవర్గ ఇంచార్జి శివకోటి యాదవ్**



**నర్సంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త**

గృహలక్ష్మి దరఖాస్తుకు ప్రభుత్వం గడువును పొడగి ంచాలని జనసేన నియోజకవర్గ ఇంచార్జీ శివకోటి యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన గృహలక్ష్మి పథకం దరఖాస్తుల స్వీకరణకు కేవలం నాలుగు రోజులు మాత్రమే గడువు ఇవ్వడం వలన దరఖాస్తుదారులు ముఖ్యంగా మహిళలు దరఖాస్తు చేసుకొనుటకు వారి మీద సేకరించవలసిన కుల ధృవీకరణ,ఆదాయ సర్టిఫికెట్ల వంటి పత్రాలను సేకరించడం కోసం మీ సేవ,ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ బారులు తీరుతూ నానా ఇబ్బందులకి గురువుతున్నారు.గడువు కాలానికి కావలిసిన పత్రాలు అందకపోతే లబ్దిదారులు గృహలక్ష్మి పథకానికి అర్హత కోల్పోతారని ప్రభుత్వం గడువును పెంచాలని జనసేన పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి శివకోటి యాదవ్ అన్నారు.అలాగే బుధవారం ఈ సమస్యపై స్పందించిన రోడ్డు భవనాలు,గృహ నిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ,దరఖాస్తుదారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదనడం సరికాదు అన్నారు.ఎందుకంటే నిరంతర ప్రక్రియ అయిన వైన్ షాపుల టెండర్లకు 15 రోజుల గడివిచ్చి గృహలక్ష్మి దరఖాస్తుకు కేవలం నాలుగు రోజుల గడువు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు.చివరి తేదీ గడుడవుపై మంత్రి వ్యాఖ్యాల్లో స్పష్టత లేదని దరఖాస్తుదారులు ఇంకా అయోమయానికి గురవుతూ ఆందోళన చెందుతున్నారని,కావున ప్రభుత్వం ఇప్పటికైనా దరఖాస్తుదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారు గృహలక్ష్మి పథకానికి అర్హత కోల్పోకుండా దరఖాస్తుకు మరింత గడువును పొడిగించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు ఓర్సు రాజేందర్, బొబ్బ పృద్వీరాజ్, షేక్ హుస్సేన్, రోడ్డ శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తు గడువును ఈ నెల 31 వరకు పొడగించాలి

**-ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్**



**దుగ్గొండి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

గృహలక్ష్మి దరఖాస్తు గడువును ఈ నెల 31 వరకు పొడగించాలని ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు రేపటితో ముగియనుండడంతో మీ సేవ కేంద్రాలు,మండల రెవెన్యూ ఆఫీసులు,మున్సిపాలిటీలు గృహలక్ష్మి పథకం దరఖాస్తుదారులతో కిటకిటలాడుతున్నాయని,గృహలక్ష్మి దరకాస్తు ఆశావహులు దరఖాస్తుతో జత చేయవలసిన పత్రాలను సేకరించటంలో తలమునకలై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,అందువలన రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథక దరఖాస్తు గడవును రేపటితో ముగించకుండా ఈ నెల 31 వరకు పొడిగించాలని ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ కోరారు.దుగ్గొండి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం మొత్తాన్ని 3 లక్షలకు కుదించడంలో ఆంతర్యం ఏమిటో అధికార పార్టీ వారు ప్రజలకు జవాబు చెప్పాల్సిన అవసరం ఉందని,గతంలోని ఇందిరమ్మ ఇళ్ల కంటే,మెరుగ్గా ఈ 3 లక్షలతో దరఖాస్తు దారులు ఏవిధంగా ఇంటి నిర్మాణం చేసుకుంటారని ప్రశ్నించారు.త్యాగాల పునాదిపై ఏర్పడ్డ తెలంగాణలో పేదోడి బతుకు నీడ కోసం 10 లక్షలు ప్రభుత్వం కేటాయించకపోవడం చాలా బాధాకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో బత్తిని కుమారస్వామి, బుడిమే సురేందర్, ఎల్లబోయిన రాజు, పేరబోయిన ఐలోని, గోరంటల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# గూడు వదిలిన పేద జీవులు

**కూలిపోవుటకు సిద్ధంగా ఉన్న ఇల్లు**
**గృహలక్ష్మీ పథకంలో ఇల్లు మంజూరి చేయాలి**
**నిరుపేద కుటుంబానికి చెందిన గట్టు రాజయ్య-భారతి**



**వెంకటాపూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామపంచాయతీ పరిధిలోని రాజేశ్వర్ రావు పల్లె గ్రామానికి చెందిన గట్టు రాజయ్య-భారతిలకు చెందిన ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోవుటకు సిద్ధంగా ఉంది. గతంలో అకాల వర్షాల కారణంగా ఇంటి గోడలు కూలిపోగా వాటిని మళ్లీ స్వల్ప మరమ్మతులు చేయించుకున్నారు. తిరిగి ఇటీవల కురిసిన అతిభారీ వర్షాల కారణంగా ఇల్లు గోడలు పై కప్పు కూలిపోవుటకు సిద్ధంగా ఉండటంతో ఇల్లు విడిచిపెట్టి వేరే తెలిసిన వారి ఇంట్లో తలదాచుకుంటున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజయ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉండగా ఉన్న కొద్దిపాటి భూమిని అమ్మి కూతుళ్ల పెళ్లిళ్లు చేశారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన భార్యభర్తలు విదిలేని పరిస్థితిలో ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్లి ఆరు నెలలు కూలి పనిచేశారు. ఆరోగ్య సహకరించక తిరిగి స్వగ్రామానికి వచ్చి కూలి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గతంలో రాజయ్య తాటి చెట్టు పై నుండి పడటంతో వైద్య ఖర్చులకు చేసిన అప్పులతో పాటు కూతుళ్ల వివాహాలకు చేసిన అప్పులు ఇంకా తీరలేదని వారు తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న గృహలక్ష్మీ పథకంలో ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని వారు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## గట్టమ్మ వద్ద ఘనంగా ఆదివాసీ దినోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరైన డా. అప్పయ్య**
**ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి**



**ములుగు, ఆగస్టు 9, ప్రభాతవార్త :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ నాయకపోడు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ ఆదివాసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మంకిడి రవి అధ్యక్షతన గట్టమ్మ దేవాలయం వద్ద ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా డా. అల్లెం అప్పయ్య, జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, ఆదివాసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రపతి ఆదివాసీ ముద్దుబిడ్డ ద్రౌపది ముర్మును ఐక్యరాజ్య సమితి ఆదివాసులను గుర్తించి జెనీవాలో పెద్ద ఎత్తున ప్రపంచ వ్యాప్తంగా దేశ దేశాలలో ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో కొమురం భీం విగ్రహం ఏర్పాటు చేయాలని, తుడుం దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బకట్ల నర్సింగరావు విగ్రహం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, గట్టమ్మ పూజారుల సంఘం అధ్యక్షులు కొత్త సదయ్య, లక్ష్మయ్య, తిరుపతి కుమార్, రేలా విజయ్, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి వర్ధంతి రోజున దోమతెరలు పంపిణీ

**ప్రజా సేవకే మా కుటుంబం అంకితం**
**జిల్లా రైతుబంధు సభ్యులు కూరేళ్ల రామాచారి**



**వెంకటాపూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** తన తండ్రి కూరేళ్ల లక్ష్మయ్య ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా అతని కుమారుడు రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు కూరేళ్ల రామాచారి లింగాపూర్ పరిధిలోని గుత్తి కోయలకు బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలకు సాయం చేస్తూ నిత్యం ప్రజల నడుమ ఉంటూ ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగినందుకు సంతోషిస్తున్నామని ఆయన తెలిపారు. తన తండ్రి కూరేళ్ల లక్ష్మయ్య జ్ఞాపకార్థం ప్రతి ఏటా ఏదో ఒకటి ప్రజాహిత కార్య క్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కూరేళ్ల రాజయ్య, సాంబయ్య, రమాదేవి, లక్ష్మీ, మేడారం ట్రస్టు బోర్డు మాజీ డైరెక్టర్ కూరేళ్ల రజిత, గుత్తికోయ కుటుంబాలు పాల్గొన్నారు .

## వరదలలో విద్యార్థులను కాపాడిన ఉపాధ్యాయుడిని ఘనంగా సన్మానించిన రాష్ట్ర ప్రభుత్వం



**ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త**

ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామానికి ఉపాధ్యాయుడు పాయం మీనయ్యను బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సన్మానించింది. ఇటీవల కొండాయి జంపన్న వాగు వరదల్లో 40 మంది విద్యార్థులను కాపాడిన విషయం తెలిసిందే. కాగా మంత్రి కేటీఆర్ ప్రభుత్వం తరపున ఘనంగా సన్మానించాలని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు హైదరాబాదులోని గిరిజన భవన్ లో ఆదివాసి దినోత్సవం సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్, గిరిజన కమిషనర్ క్రిస్టియానా జడ్‌ఛాంగ్తూ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు

## ఘనంగా ఆదివాసి దినోత్సవం



**వాజేడు ప్రభాతవార్త:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు, గుమ్మడిదొడ్డి సర్పంచ్ పాయం జయలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివాసి దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేశారు, ఈ సందర్భంగా ఆదివాసీ దినోత్సవం రోజున రాష్ట్ర సెలవు దినంగా ప్రకటించాలని దేశవ్యాప్తంగా ఆదివాసీలపై జరుగుతున్న దాడుల పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఘనపురం కాంగ్రెస్ ఎస్ టి సెల్ అధ్యక్షుడు అట్టం రామ్మూర్తి ఆధ్వర్యంలో ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఆయా కార్యక్రమాల్లో పాయం జానకి రమణ, మోడెం జనార్దన్,తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలను చిన్న చూపు చూస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**వెంకటాపురం(నూగూరు) ప్రభాతవార్త:** స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిన ఆదివాసీల అభివృద్ధి అడవికాసిన వెన్నెల ఉందని ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక ఆరోపించింది. బుధవారం సర్పంచ్ కోర్స నర్సింహ మూర్తి అధ్యక్షత వహించారు. ముందుగా మణిపూర్ ఆదివాసీల పైన జరిగిన దాడుల కారణంగా చనిపోయిన ఆదివాసీల ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. స్థానిక సర్పంచ్ చిడెం యామిలి కొబ్బరి కాయ కొట్టి కొమరం భీమ్ విగ్రహానికి పూల మాల వేశారు. ఆదివాసీ పెద్ద వాసం లక్ష్మయ్య ఆదివాసీ జెండా ఎగురవేశారు. ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలపైన దమన కాండ సాగిస్తున్నాయని మండిపడ్డారు. మణిపూర్ మారణ హోమానికి పాల్పడ్డ గిరిజనేతర హంతకులను తక్షణమే ఉరితియ్యాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో పాలక, ప్రతిపక్ష పార్టీలన్నీ దాదివాసీలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలను గూడెల్లో తిరగబోనివ్వమని హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం ఆదివాసీ పాటలకు నృత్యాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆదివాసీలు నినాదాలు చేశారు. ఎంపీపీ సతీష్‌కుమార్, నాయకులు సోమరాజు, రాంచందర్, వాసం నాగరాజు, సిద్దబోయిన సర్వేష్, చిరంజీవి, సతీష్, మండల అధ్యక్షులు గంప రాంబాబు, ఎంపీడీఓ అడ్డూరి బాబు, ఎంపీఓ పాల్గొన్నారు.



# ములుగు వార్త

## వరద బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

**బూర్గుపేట గ్రామంలో పర్యటించిన ఓఎస్‌డి**
**సరుకులు అందించిన యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్**



**వెంకటాపూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట వరద బాధితులకు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారు ముందుకు వచ్చి ములుగు ఓఎస్‌డి అశోక్ కుమార్ చేతుల మీదుగా నిత్యావసర వస్తువులు అందజేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యల అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులకు ఎలాంటి అవసరం ఉన్నా పోలీసులకు తెలియజేయాలని అన్నారు. యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారు వరద బాధితులను ఆదుకోవడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఒ ఇ. ప్రేమలత, ఎస్సై తాజొద్దీన్, ఎన్‌జిఓ ప్రాజెక్టు మేనేజర్ రాములు, సర్పంచ్ సారంగం, ఎంపీటీసీ మధూకర్, ఉపసర్పంచ్ దిలీప్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మిర్చి రైతులకు నష్ట పరిహారం అందించాలి

**ఎన్ఎస్‌యుఐ మామిడి శెట్టి కోటి**



**ములుగు, ఆగస్టు 9, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మిర్చి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి అన్నారు. తహసీల్దార్‌కు రైతులతో కలిసి బుధవారం వినతి పత్రం అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్చి పంట వేసి పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వకుండా మిర్చి రైతులు పంట వేయకున్న వారి అకౌంట్లలో డబ్బులు వేయడం బాధాకరమని ఆయన తెలిపారు. ఇందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు బస్స సాంబయ్య, మంద మహేందర్, గుర్రాల మహేష్, బస్స రాజు, తిరుపతి, శేఖర్, రాజయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెకండ్ ఏఎన్ఎంలు బ్రతుకమ్మ ఆట ద్వారా నిరసన



**ములుగు, ఆగస్టు 9, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లాలోని సెకండ్ ఏఎన్ఎంలు ట్యాబ్‌లు కింద పేర్చి దాని చుట్టు తిరుగుతూ బ్రతుకమ్మ ఆట ఆడుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, సంఘం అధ్యక్షురాలు పాయం సరోజన, ప్రధాన కార్యదర్శి కోడి సుజాతలు మాట్లాడుతూ సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. 17 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్న మమ్మల్ని ప్రక్కన పెట్టి నోటిఫికేషన్ ద్వారా నియామకాలు చేపట్టాలనుకోవడం అన్యాయమని తెలిపారు. సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 16 నుండి నిరవధిక సమ్మె చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆగస్టు చివరి నాటికి సమీకృత కలెక్టరేట్, మెడికల్ కళాశాల నిర్మాణాలు పూర్తి



జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి- జయశంకర్

**భూపాలపల్లి జిల్లా:** జిల్లాలో నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ భవనం, మెడికల్ కళాశాల నిర్మాణ పనులు ఆగస్టు చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా ఆదేశించారు. బుధవారం అట్టి నిర్మాణ పనులను పరిశీలించారు. 15 ఎకరాలలో రూ.59 కోట్ల 45 లక్షల వ్యయంతో ప్రభుత్వం సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణం చేపట్టిందన్నారు. ఇట్టి కలెక్టరేట్‌లో పైపులైన్, ప్లంబింగ్, కిటికీలు, సీలింగ్, ఫ్లోరింగ్, మొదటి అంతస్తు వరకు పేయింటింగ్ పనులు, ఎలక్ట్రికల్ పనులు, ఫౌంటేషన్ డోర్స్, వాల్ సీలింగ్ పనులు పూర్తి అయ్యాయన్నారు. అలాగే మెడికల్ కళాశాలలో మొదటి సంవత్సరం తరగుతులు ప్రారంభించే నేపథ్యంలో నిర్మాణ పనులు వేగం పెంచి మెడికల్ మొదటి సంవత్సర విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## పేదలకు ఎరజ్రెండా అండగా ఉంటుంది

సీపీఐఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు

**భూపాలపల్లి రూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** పేదలకు ఎరజ్రెండా అండగా ఉంటుందనో పీఐఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి గ్రామాన్ని సందర్శించి బాధిత గ్రామస్థులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. వదర ముంపు వల్ల గ్రామస్థులు అనేక ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. ప్రభుత్వం వెంటనే చొరువ చూపి వారందరికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బందు సాయిలు, నాయకులు గుర్రందేవేందర్, వెలిశెట్టి రాజయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త** రూ.46 కోట్ల 63లక్షలతో చెక్‌డ్యామ్‌కం. రోడ్డు బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నిలబెట్టుకున్నాడని నెక్కొండ, చెన్నారావు పేట, ఖానాపురం రైతులు హర్షం వ్యక్తం చేశారు. బుదవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. చెన్నారావుపేట మండలంలోని మున్నేరు వాగుపై రూ.18 కోట్ల 78 లక్షలతో చెక్ డ్యామ్ కం. రోడ్డు బ్రిడ్జి మంజూరు, నెక్కొండ మండలం నాగారం గ్రామంలో వట్టెవాగుపై రూ.18 కోట్ల 60 లక్షలతో చెక్ డ్యామ్ కం. రోడ్డు బ్రిడ్జి మంజూరు, నెక్కొండ మండలం చిన్న కోర్పోలు గ్రామంలోని వట్టెవాగుపై రూ.3కోట్ల 25లక్షలతో చెక్‌డ్యామ్ మంజూరి, త్వరలో ప్రారంభం కానున్న నిర్మాణ క్రమంలో ఖానాపూర్, చెన్నారావుపేట, నెక్కొండ మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## వాహన తనిఖీల్లో డీసీపీ, ఏసీపీ..

**ప్రభాతవార్త, ఆగష్టు 09, జనగామ:** ప్రతి ఒక్కరు వాహన నిబంధనలు పాటించాలని జనగామ డీసీపీ పి సితారాం తెలిపారు.బుదవారం జనగామ ఏసీపీ దేవెందర్ రెడ్డితో పాటు జనగామ సీపీ శ్రీనివాస్‌తో పలు ప్రాంతాల్లో అకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈమేరకు నిబందనలు పాటించని వాహనాలకు జరిమానలు వేసీ కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రతి వాహనదారుడు ఇన్సూరేన్స్‌తోపాటు పోల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.అలాగే పిల్లలకు 18 సంవత్సరాలు నిండే వరకు వాహనాలు ఇవ్వోద్దని తల్లిదండ్రులకు సూచించారు. ఈతనిఖీల్లో జనగామ పోలీసులు ఉన్నారు.



## ప్రభుత్వ పథకాలను ఆదివాసీలకు అందేలా చూస్తాం..

ఐటిడిఓ దేశీరాం నాయక్.. మహదేవపూర్‌లో ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**మహదేవపూర్(కాటారం), ప్రభాతవార్త** మహదేవపూర్ మండలకేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కాల్నేని రామన్న అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటిడిఓ దేశీరాం నాయక్ ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆదివాసీ గిరిజనులకు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ శుభాకంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఆదివాసీ ప్రజలకు అందేలా చూస్తామని, జిల్లాలో డిటిడిఓ కార్యాలయ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. మహదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు మాట్లాడుతూ.. కొమురంభీం స్ఫూర్తితో ఆదివాసీల హక్కులను కాపాడు కోవాలన్నారు. ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు, జడ్పీటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.. ఐక్యరాజ్య సమితి ఆదివాసీలకు ప్రత్యేక రోజును ఏర్పాటు చేసిందని, అయినా కూడా ఆదివాసీలు ఇంకా ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు. తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కుమార్ ఆదివాసీ మాట్లాడుతూ.. ఆదివాసీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని, మణిపూర్‌లో జరిగే మారణకాండ ఇందుకు నిదర్శనమన్నారు. రోజురోజుకు ఆదివాసీలను అభివృద్ధికి దూరం చేస్తున్నారన్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా ఆదివాసీల అభ్యున్నతికి తోడ్పాడాలని, వెంటనే జిల్లాలో డిటిడిఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, తెలంగాణ ప్రభుత్వం పోడుభూములకు కొంతమందికే పట్టాలివ్వడం జరిగిందన్నారు. సర్వే నిర్వహించినప్పుడు చాలామంది మిస్ కావడం జరిగిందని, వారికి మళ్లీ అవకాశం కల్పిస్తూ పట్టా వచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ..ప్రభుత్వాలు ఆదివాసీలు, దళిత, మైనార్టీలను అణచివేస్తున్నాయన్నారు. కావున అందరూ ఐక్యంగా పోరాటం చేయవలసిన సమయం వచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో జిసిసి మేనేజర్ హరిలాల్, ఎటిఎఫ్ నాయకులు గౌరివేని మల్లేషం, తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మడె సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు సుంకరి మల్లేష్, ఎమ్మార్పిఎస్ నాయకులు మోతే సాంభయ్య, బుర్రి శివరాజ్, రాజు, నాయకపోడ్ సేవా సంఘం డివిజన్ నాయకులు బోద రాజు, సమ్మన్న, సత్యనారాయణ, మాడ ఆఫీస్ ఎండి.జావేద్, ఆదివాసీ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవం

ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సీతక్క



**ములుగు, ఆగస్టు 9, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ ఎదుట యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవి చందర్ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క ముఖ్య అతిథిగా హాజరై గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి యువజన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని, యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల జిల్లా మండల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

సిఎంఆర్ రైస్ డెలివరీ సకాలంలో పూర్తి చేయాలి

ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ డి.వేణు గోపాల్



**ములుగు, ఆగస్టు 9, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని రైస్ మిల్లులను జిలా అడిషనల్ కలెక్టర్ డి. వేణు గోపాల్ బుధవారం తనిఖీ చేశారు. శ్రీమాత ఆగ్రోటెక్, బాదం ఇండస్ట్రీస్ అబ్బాపూర్, వాసవి ఆగ్రో మల్లంపల్లి రైస్ మిల్లులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లర్లు సకాలంలో ఖరీఫ్ 2021-22 రబీ 2021-22 సిఎంఆర్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే ఖరీఫ్ 2022-23 కు సంబంధించిన సిఎంఆర్ గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. నిర్దేశిత సమయంలో లక్ష్యాలు పూర్తి చేయని రైస్ మిల్లులపై తగిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సిఎంఆర్ డెలివరీ చేయాలని, ఖరీఫ్ పంటకు సంబంధించిన పెండింగ్ ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరీ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రైస్ మిల్లర్లు సైతం నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైస్ డెలివరీ చేయాలని సూచించారు. అనంతరం ఏరియా మేనేజర్ ఎఫ్‌సిఐ కాజీపెట వారిని సంప్రదించి జిల్లాకు కేటాయించిన నెక్కొండ గోదాములో స్థల సమస్య ఉన్నందున త్వరగా క్లియరెన్స్ చేయించాలని లేదా ఇతర గోదాంలు కేటాయించుటకు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంట డిసిఎస్ఓ అరవింద్ రెడ్డి, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై రాములు పాల్గొన్నారు.

## కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన

**నల్లబెల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త** మేడపల్లి ప్రాథమిక వైద్యశాల పరిధిలో నల్లబెల్లి ప్రాథమిక వైద్యశాల పరిధిలో గోవిందాపురం గ్రామంలో కేంద్ర కీటక జనిత వ్యాదుల నివారణలో భాగంగా కేంద్ర బృందం, జిల్లా ఆరోగ్య యంత్రాంగం తనిఖీలు నిర్వహించారు. మలేరియా డెంగ్యూ జ్వరాల నియంత్రణ ఎలా కొనసాగుతుందో క్షేత్ర స్థాయిలో గ్రామాలలో పర్యటించి పరిశీలించారు. అనంతరం రికార్డుల తనిఖీ చేపట్టారు. గ్రామాలలోని ప్రజలకు మురికి నీరు నిల్ల ఉండకుండా, పాత నీటి తొట్లలోని నీరు నిల్వ ఉండకుండా బోర్లించాలని వారు సూచించారు. ప్రజలకు అంటువ్యాదులు ప్రభలకుండా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి చెల్ల మధుసూధన్, వైద్యాధికారులు శశికుమార్, పిబి.ఆచార్య, సిబ్బంది జైపాల్, పి. శ్రీనివాస్, హరినాథ్, జిల్లా స్థాయి సిబ్బంది సదానందం, చక్రపాణి స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.



# నామట్టి నాదేశం అని గర్వించాలి

**మొక్కలను నాటి వనాలను పెంచితేనే పల్లెలకు అందం**

**గ్రామాల్లో అమరవీరులకు గౌరవ ప్రద సూచికలు ఏర్పాటు**

**మోదీ నినాదం దేశ ప్రజల గుండెల్లో గూడుకట్టుకోవాలి**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**

**వరంగల్ ఆగష్టు 09 ప్రభాతవార్త:**

దేశ ప్రధాని నరేంద్రమోదీ ఆలోచన మేరకు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు తూర్పు నియోజవకర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు బాకం హరిశంకర్, పొట్టి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ స్టేషన్‌రోడ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తూర్పు నాయకులు కార్యకర్తలు పాల్గొని మాజీ త్రివిధ ధళాల సభ్యులను సన్మానించారు. ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు పాల్గొని మాట్లాడుతూ నామట్టి నాదేశం ఆగష్టు 9నుండి 30వరకు చేపట్టే కార్యక్రమంలో అమరవీరులకు గౌరవ సూచికంగా గ్రామాల్లో శిలాఫలకాలు, వసుద వందన్, ప్రతి గ్రామంలో కనీసం 75మొక్కలు నాటాలని వీరులకు సమరయోధులకు వందనం సమర్పించి ప్రతి ఇంటిపైన జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించాలన్నారు. మట్టి సేకరణ యాత్ర ఈనెల 16నుండి ప్రారంభం అయ్యి 25వరకు అమృత కలశ యాత్ర 27నుండి ప్రారంభమై 30వరకు దేశ వ్యాప్తంగా 7500ప్రాంతాల్లో సేకరించిన మట్టిని అమృత కలశ యాత్రతో దేశ రాజదాని డిల్లీ చేరుతుందని తెలిపారు. ఆగష్టు 27,28 తేదీల్లో ఎంపిక చేసిన ప్రతినిధులు ఢిల్లీకి చేరుకోని ఏక్ బారత్ శ్రేష్ఠ భారత్‌కు ప్రత్యేకంగా అమృత కలశాలతో మట్టి మొక్కలను సేకరించి ఢిల్లీలోని అమరవీరుల స్మృతివన సమీపంలో జాతీయ యుద్ద మాలిక స్తూపం పక్కనే అమృత వాటిక పేరుతో ప్రత్యేక స్తూపాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఆగష్టు 29,30 తేధీల్లో ప్రముఖుల సమక్షంలో ఢిల్లీ కర్తవ్యపద్‌లో ముగింపు కార్యక్రమం ఉంటుందని దేశాన్ని సశ్యశామలం చేయాలని చూసే దేశప్రధాని శ్రీ నరేంద్రమోదీపై బిజెపిపై సమస్త దేశ మానవాలి ఆశీర్వాదం ఉండాని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ జిల్లా కో ఆర్డినేటర్ మల్లాడి తిరుపతి రెడ్డి, కందిమల్ల మహేశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, ఎర్రబెల్లి ప్రధీఫ్‌రావు, అచ్చ విధ్యాసాగర్, గంట రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునా రెడ్డి, కనుకుంట్ల రంజిత్, భైరి శ్యాం సుంధర్, కాసు శిల్ప, జిల్లా ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్, ఇనుముల అరుణ్, బండి సుజాత, డివిజన్ల బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అబిమానులు పాల్గొన్నారు.



## వరంగల్ వార్త

# పశువులలో గాలికుంటు, లంపిస్కిన్ వ్యాదులకు టీకాలు



**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండలం కౌకొండ గ్రామంలో పశువులకు గాలికుంటు,లంపిస్కిన్ వ్యాదులకు టీకాలు,నట్టల నివారణకు మాత్రలు ఇవ్వడం జరిగింది.పశువైద్యాదికారి ఎస్ బాలక్రిష్ణ ఆద్వర్యంలో సుమారు గ్రామంలో 198 పశువులకు టీకాలు వేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల రమేష్,ఉప సర్పంచ్ ముక్కెర సురేష్ అలాగే ఎమ్ కల్పన,ఎల్ఎస్‌పి అశోక్,సుమలత,ఓఎస్ గోపాలమిత్ర కుమారస్వామి పాల్గొన్నారు.

# డివిజన్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**డివిజన్లలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**ప్రారంభించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వరంగల్ 12వ డివిజన్ పరిధిలోని దేశాయిపేటలోని ఎస్‌పియుర్ నగర్ కాలనీలో 2 కోట్ల 88లక్షలతో మెగా టౌన్ రోడ్ ముదిరాజ్ కాలనీ, డ్రాక్టర్స్ కాలనీ-8, గాంధీ నగర్, బాలాజీనగర్ పంచతంత్ర పార్క్ అభివృద్ధి, స్నేహనగర్, కేఎల్ మహీంద్రానగర్, మైనార్టీ కాలనీ రోడ్లు డ్రైనేజ్ ఇతర అభివృద్ధి కార్యక్రమాలతో పాటు 13వ డివిజన్లలోని ఎల్బీనగర్ తాజ్ ఫంక్షన్ హాల్ పక్కన 15లక్షల వ్యయం నిర్మించనున్న సీసీ రోడ్ డ్రైనేజీలు, అభివృద్ధి పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అనంతరం 18వ డివిజన్ లేబర్ కాలనీలోని 21.56 లక్షల వ్యయంతో జరగనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో మంత్రి కేటిఆర్ మార్గనిర్దేశంలో తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి బ్రహ్మాండంగా జరుగుతుందని అభివృద్ధే లక్ష్యంగా పేద, ప్రజల అభ్యున్నతి ధ్యేయంగా తాము పని చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. బుదవారం నియోజకవర్గంలోని పలు డివిజన్లలోని పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాన చేసుకోవడం జరిగిందని పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు కావటి కవిత, సురేష్, జోషి, వస్కుల బాబు, డివిజన్ల అధ్యక్షులు మహిళలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఎవివి కళాశాలలో జాబ్ మేళా

**ఐసిఐసిఐ భ్యాంక్ ప్రత్యేక ఇంటర్‌వ్యూలు**



**వరంగల్ ఆగష్టు 09 ప్రభాతవార్త:**

నగరంలోని ఎవివి డిగ్రీ, పిజి కళాశాలలో ఐసిఐసిఐ భ్యాంక్ రిలేషన్‌షిప్ పోస్టుల కోసం మంగళవారం కళాశాలలోని ఫైనల్ ఇయర్ విధ్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్ ఇక్రూట్‌మెంట్ జరిగినట్లు కళాశాల ప్రన్సిపాల్ డా.బి సంజీవరావు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ప్లేస్‌మెంట్స్ సెలెక్షన్ నిర్వహించిన ఐసిఐసిఐ భ్యాంక్ మెనేజర్‌కు సిబ్బందికి కృతజ్ఞతలు తెపిపారు. విధ్యార్థులు సబ్జెక్ట్‌తో పాటు వ్యక్తిత్వ నైపుణ్యాన్ని అలవాటు చేసుకున్నప్పుడు ఇలాంటివే కాకుండా ఇంకా ఎలాంటి ఇంటర్‌వ్యూలైనా అవలీలగా ఎదురుకోవచ్చని క్యాంపస్ సెలెక్షన్‌లో సెలెక్ట్ అయిన విధ్యార్తులకు భవిష్యత్తులో ఇంకనూ అవకాశాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళశాల జానియర్ ప్రిన్సిపాల్ డా.ఎ భుజెందర్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరద నష్టంపై సర్వే నివేదికను సమర్పించండి

**నగర మేయర్ గుండుసుధారాణి**

**ఉప కమీషనర్లు, రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం**



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వరద నష్టంపై సర్వే వివరాలను శుక్రవారంలోగా సమర్పించాలని అధికారులను నగరమేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. బుదవారం సాయంత్రం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఉప కమీషనర్లు రెవిన్యూ అధికారులతో వరద సర్వే, అనాధార వివరాల సేకరపై సమీక్షించి సమర్ధశంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరదల వల్ల జరిగిన నష్టం సర్వే స్థానిక కార్పొరేటర్ల సమన్వయంతో 66 డివిజన్లలో నిర్వహించి ఒక్క బాధిత ఇల్లు కూడా తప్పిపోకుండా మానవతా దృక్పథంతో వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీనికి సమాంతరంగా ప్రభుత్వ ఆదేశాలు సమర్పించి గ్రేటర్‌లోని 66 డివిజన్లలో గల అనాథ పిల్లల వివరాలు స్థానిక కార్పొరేటర్ల సహకారంతో నిర్దేశిత ప్రొఫార్మలో సేకరించి ఈ నెల 15లోగా వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో డిప్యూటీ కమీషనర్‌లు కృష్ణారెడ్డి, రవీందర్, ఆర్‌వోలు శ్రీనివాస్, యూసుప్రోద్దీన్, శహజాదిబేగం, సుదర్శన్, ఆర్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

# సత్యంను పరమార్శించిన డాక్టర్ హరి రమాదేవి

**వరంగల్ ఆగష్టు 09 ప్రభాతవార్త:**

నగరంలోని శివనగర్‌కి చెందిన పోపాసంయుక్త కార్యదర్శి బత్తుల సత్యంను వైద్య ఆరోగ్యశాఖ సరోగసి డైరెక్టర్ డాక్టర్ హరి రమాదేవి పరామర్శించారు. ఇటీవల సత్యం గుండె జబ్బుతో హైదరాబాదులో చికిత్స పొంది వచ్చారు. మంగళవారం డాక్టర్ హరి రమాదేవి సత్యంను ఆయన స్వగృహంలో పరామర్శించి త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమె వెంట అడ్వకేట్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆయుష్ వైద్య విద్యార్థులకు స్టైఫండ్ చెల్లించాలి

**నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న వైద్య విద్యార్థులు**

**వరంగల్ ఆగష్టు 09 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమాల ప్రకారం ఆయుష్ వైద్య విద్యార్థులకు చెల్లించాల్సిన స్టైఫండ్ ఇవ్వడం లేదని వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ టీచింగ్ హాస్పిటల్ వైద్య విద్యార్థులు గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులు మాట్లాడుతూ ఇప్పటికీ ఎనిమిది సంవత్సరాల నుండి ప్రభుత్వం ఎలాంటి స్టైఫండ్ వైద్య విద్యార్థులకు పెంచడం లేదని ఇంకనూ పాత పద్దతి ప్రకారమే చెల్లెస్తుందని ఆరోపిస్తున్నారు. నియమాల ప్రకారం పెంచితే అప్పటికి ఇప్పటికి రెట్టింపు చెల్లించాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిబాండ్ చేశారు. భవిష్యత్తు తరాల వైద్యులపై నిర్లక్ష్యం మంచిది కాదని తక్షణమే సమస్యలు పరిష్కారం చ్చపించక పోతే రాష్ట్ర స్థాయిలో వైద్య నిద్యార్థులు తీసుకునే నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ సమ్మె కార్యక్రమంలో ఆయుష్ వైద్య విద్యార్థిని విర్యార్థులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

# స్థానికతను గుర్తించి నన్ను ఆశీర్వదించండి ఎమ్మెల్యే రాజయ్య

*ప్రభాతవార్త, ఆగష్టు 09, స్టేషన్‌ఘనపూర్:*

స్థానికతను గుర్తించి తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రాజయ్య ఘనపూర్ ప్రజలను కోరారు. స్టేషన్ ఘణపూర్‌కు 100పడకల దవాఖాన మంజూరి చేసిన సీఎం కేసీఆర్‌కు బుధవారం మండల కేంద్రంలో ఎర్పాటు చేసిన కృతజ్ఞాత సభలో ఎమ్మెల్యే రాజయ్య పాల్గోని మాట్లాడారు. సీఏం కీసీఆర్ సహాకారంతో ఘనపూర్ నియోజకర్గాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని, స్థానికతను గుర్తించి తనను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. 100 పడకల దవాఖానకు 37 కోట్ల50 లక్షలు మంజూరి చేయడం జరిగందని, దవాఖాన నిర్మాణాం పూర్తైతే మేరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని,



మేరుగైన వైద్యులు 24గంటలపాటు అందుబాటులోకి ఉంటారని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, మార్కెట్ వైస్‌చైర్మన్ జీ రాజు, ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, సురేష్, దయాకర్, నర్సింహులు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామార్శించిన ఎమ్మెల్యే

*ప్రభాతవార్త, ఆగష్టు 09,రఘునాథపల్లి:*



మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమాకారుడు పబ్బా రమేష్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్మే డాక్టర్ టి రాజయ్య బుధవారం మృతుని కుటుంబాన్ని పరామార్శించి రమేష్‌కు నివాళులు అర్పించి అర్థిక సహాయాన్ని అందించారు. పరామార్శించిన వారిలో ఎమ్మెల్యే వేంట ప్రజాపతినిధులు, ముఖ్యనాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

## మణిపూర్ దాడులకు బీజేపీ భాధ్యతవహించాలి

*ప్రభాతవార్త, ఆగష్టు 09, జఫర్‌గడ్:*



మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక చర్యలకు బీజేపీ బాధ్యత వహించాలని సీపీఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజిరెడ్డి అన్నారు. బుధవారం కునూర్ గ్రామంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గోని మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలకు యావత్తు భారత పౌరులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశంలోని మణిపూర్ లాంటి చాలా ప్రాంతాల్లో జరుగుతున్న దాడులపై ఇప్పటి వరకు చర్యలు తీసుకొకపోవడం దారుణమని అన్నారు. అక్కడి అగాత్యాలను అపి ప్రజలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంతటి ఘటనలు జరుగుతున్న పట్టింపు లేని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని పాలించే హక్కు లేదని వెంటనే రాష్ట్రపతి పాలన నిర్వహించాలని అన్నారు. ఈసమావేశంలో ఆకుల శ్రీనివాస్, ఆది, సాయన్న, మంగళంపల్లి జనార్ధన్, రమేష్, తదితరులు ఉన్నారు.

## మృతుని కూతుళ్ళ చదువుకు కడియం హామీ

*ప్రభాతవార్త, ఆగష్టు 09, స్టేషన్‌ఘనపూర్:*

మండల కేంద్రంలో ఇటివలే గుండెపోటుతో మరణించిన పండ్ల వ్యాపారి దేవరాజుల సమ్మయ్య మరణించగా మృతునికి ముగ్గరు కూతుళ్ళు ఉండగా వారి చదువుకు అండగా నిలుస్థానని, తనవంతుగా సహాకారం చేస్తానని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తెలిపారు. కటుంబ సహాయార్థంగా తక్షణ సహాంగా 25000 వేలను బుధవారం అందించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బెలిదే వెంకన్న, అన్నం బ్రహ్మరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పోగుల సారంగపాణి తోపాటు మండల నాయకులు తదితరులు ఉన్నారు.



## గృహాలక్ష్మీ పథకంపై కలెక్టర్ సమీక్షా

*ప్రభాతవార్త, ఆగష్టు 08, జనగామ ప్రతినిధి:*



గృహాలక్ష్మీ పథకంపై జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య బుధవారం సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..గృహాలక్ష్మీ పథకంలో భాగంగా లబ్ధిదారులు గ్రామీణా ప్రాంతాలవారు మండలపరిషత్ కార్యాలయంలో పట్టణ ప్రాంతాలవారు మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్స్‌లలో తమయొక్క వివరాలతో నింపిన ఫారంతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, స్థలానికి చెందిన పేపర్లు, బ్యాంక్ పాస్ పుస్తకంతో ధరకాస్తులు చేసుకొవాలని కలెక్టర్ తెలిపారు. అలాగే అధికారులు విచారణకు వచ్చినప్పుడు దరఖాస్తు దారులు వివరాలను తెలియపరచాలని పెర్కోన్నారు. ఈసమీక్షాలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జిల్లా డబుల్ బెడ్‌రూమ్ అధికారి దామోదరావు, తదితరులు ఉన్నారు.

## డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాలు

*ప్రభాతవార్త, ఆగష్టు 09, జనగామ ;*

డీగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు స్పట్ కౌన్సిలింగ్ జరుగుతున్నట్లు కళాశాల నిర్వహాకులు తెలిపారు. జిల్లాలోని శామీర్‌పేట ప్రసాద్ ఇంజనిరీంగ్ కళాశాలలోగల తెలంగాణా గిరిజన సంక్షేమ గురుకుల డీగ్రీ మహిళా కళాశాల జనగామ నందు ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు తక్షణ కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున అసక్తి గల మహిళా అభ్యర్థులు ఈనెల 11వ తేది నుంచి 20వతేది వరకు దరఖాస్తు చేసుకోగలరని, దరఖాస్తు చేసుకున్న వారికి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని పెర్కోన్నారు. కౌన్సిలింగ్ హాజరయ్యే అభ్యర్థులు తమ ఓరిజనల్ సర్టిఫీకేట్స్ వెంట తెచ్చుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9949698695 నెంబర్‌ను సంప్రదించగరు.

## అవిశ్వాసం లేకపోవడం పట్ల ఎమ్మెల్యేకు ఎంపిపి కృతజ్ఞత

*చెన్నారావుపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త*

చెన్నారావుపేట ఎంపిపి బాదావత్ విజేందర్ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, గత నెలలో సొంత పార్టీ ఎంపిటిసిలు, ఎంపిపిపై అవిశ్వాస తీర్మాణ ప్రతిపాధన చేపట్టారు. ఈ నెల 9న ఎంపిపిపై అవిశ్వాసం పెట్టాల్సి ఉంటుంది. ఇప్పటికే అవిశ్వాసాన్ని విరమించుకోవాలని సస్పెన్షన్‌ను ఎత్తివేయాలంటూ ఎంపిపి ఎమ్మెల్యేతో పాటు పార్టీ బాధ్యులకు విన్నవించుకున్నారు. అలాగే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఘటన పట్ల క్షమాపణ వేడుకున్నారు. కాగా బుదవారం మండల పరిషత్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మాణం జరుగక పోవడంతో ఎంపిపి సంతోషం వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యే చెప్పిన మాటకు కట్టుబడి ఉంటానని పార్టీ అభివృద్ధికి పాటుపడుతానని ఎంపిపి పేర్కొన్నారు. దీంతో ప్రధాన రహదారిపై ఎంపిపితో పాటు అతని అనుచరులు బానాసంచా పేల్చారు. తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*చెన్నారావుపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త*



ఈ నెల 12న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రధాన బాధ్యులు ఆంగోతు భద్రయ్య అన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంబందించిన పెండింగ్‌లో ఉన్నటువంటి పలు సమస్యలు న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లో చేపట్టే మహాదర్నాకు సంబందించిన వాల్‌పోస్టర్లు మండల కేంద్రం చెన్నారావుపేటలో బుదవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూఎస్‌పిసి ఆధ్వర్యంలో చేపట్టే మహాధర్నాకు ఉపాధ్యాయ ఉద్యోగులంతా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. నూతన పీఆర్సి ఏర్పాటు పెండింగ్‌లో ఉన్న డీఏలు చెల్లించాలన్నారు. అలాగే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని అన్నారు. ఇందుకోసం చేపట్టే ధర్నాలో అందరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు సరళ, పాపమ్మ, జ్యోతి, యాకయ్య, ఇంద్రయ్య, కట్టస్వామి, కొమురయ్య, రవి, ఉమాశంకర్, వెంకటయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పలువురి సహకారం

*చెన్నారావుపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాల్లో మృతుల కుటుంబాలకు పలువురు అండగా నిలిచారు. మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో రాములవీరస్వామి అనే వృద్దుడు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు గ్రామంలోని ముదిరాజ్ సంఘ బాద్యులు ముందుకు వచ్చారు. తమవంతుగా వారి కుటుంబానికి రూ.5800 అందించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ కుల పెద్దలు ముత్యం యాకయ్య, బోనగిరి నర్సయ్య, దోని రామచంద్రు, బోనగిరి సారయ్య, పెద్దమ్మల రాజేందర్, సతీష్, ఈర్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రం చెన్నారావుపేటలో జట్టబోయిన పైడి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు మాజీ ఎంపిపి జక్క అశోక్, బిఆర్ఎస్ మండల యువనాయకులు కంది కృష్ణచైతన్య, గ్రామ సర్పంచ్‌తో కలిసి మొత్తం రెండు క్వింటాళ్ల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. కంది కృష్ణచైతన్య, పింగిలి అశోక్‌రెడ్డి, సురేష్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు. కాగా నెంబర్ వన్ కాలనీలో కూస రవీందర్ ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబానికి బిఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్య 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఇందులో సొసైటి డైరెక్టర్ జంగిలి రాజు, నర్మెట్ట సాంబయ్య, బర్ల దేవదాసు, బారపాక నవీన్, నర్సింగరావు, పాల్గొన్నారు.



## గృహలక్ష్మీ పథకం ధరఖాస్తు గడువు పొడగించాలి

**-మణుగూరు ఎంపీడీవోకు సీపీఎం నాయకులు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :*



గృహలక్ష్మీ పథకానికి ధరఖాస్తు చేసుకునే తుది గడువు ఈ నెల 31 వరకు పొడగించాలని కోరుతూ సీపీఎం మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మణుగూరు ఎంపీడీవో కె.చంద్రమౌళిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొడిశాల రాములు, లెనిన్‌బాబు, మడి నర్సింహారావు, నందం ఈశ్వర్‌రావు, గుర్రం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ, దళితబంధు ధరఖాస్తుల ప్రక్రియ పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :*



మణుగూరు మండలం, పట్టణంలో గృహలక్ష్మీ, దళితబంధు పథకాల ధరఖాస్తుల ప్రక్రియ బుధవారం మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని ఇందులో భాగంగానే గృహలక్ష్మీ, దళితబంధు పథకాలకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అర్హులైన వారు దరఖాస్తులు చేసుకుని లబ్ధిపొందాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, ఎడ్ల శ్రీనివాస్, రమణ, రవి ప్రసాద్, సృజన్, రమేష్, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంపీఎఫ్ పాసుపుస్తకాలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం కాంట్రాక్టు కార్మికులకు సీఎంపీఎఫ్ పాసుపుస్తకాలను పీవో లక్ష్మీపతిగౌడ్ అందజేశారు. గని అధికారులు జె.వీరభద్రుడు, ఎండి మదార్‌సాహెబ్, ఐఎఫ్‌టీయూ యూనియన్ నాయకులు నాసర్ పాషా, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఏ4 మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

*మణుగూరు రూరల్,ఆగస్టు 09 ప్రభాతవార్త:*

మణుగూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ నందు నూతన ఏ4 మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ. రామ్మూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు సర్కిల్ నందు 15ఏ4 దుకాణాలలో మొండికుంట మినహా మిగతా 14 దుకాణాలకు ఆశక్తి గల వారు 4 నుండి 18వ తేది వరకు డిపిఈవో కొత్తగూడెం కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. ఎద్దైనా సమాచారం కొరకు :9440902685 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

*మణుగూరు రూరల్,ఆగస్టు 09 ప్రభాతవార్త:*



మణుగూరు సబ్ డివిజన్ పరిదిలో డీఎస్పీ రాఘవేంద్రరావు పర్యావేక్షణలో సిఐ.బాలజీ వరప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్నారు. నిత్యం మణుగూరు పట్టణంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. దీంతో రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పట్టణంలోని సురక్షాబస్టాండ్, పూలమార్కెట్ ఏరియా, పెట్రోల్ బంక్, అంబేద్కర్ సెంటర్‌లలో పోలీస్ అవుట్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఈ అవుట్‌పోస్టులలో నిత్యం పోలీస్‌సిబ్బంది ఉండి ట్రాఫిక్ నియంత్రించనున్నారు. దీన్ని వలన ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

## జాతి అభ్యున్నతికి ఐక్యంగా పోరాడాలి

**-మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :*

ఆదివాసి జాతి అభ్యున్నతికి ఐక్యంగా పోరాడాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండల పీవీ కాలనీ క్రాస్ రోడ్డు హనుమాన్ టెంపుల్ వద్ద నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఆదివాసీయుల పోరాట యోధుడు కొమురం భీం అని ఆయన ఆశయాల కోసం ఆదివాసీ సంఘాల నాయకులు, విద్యావంతులు, ఉద్యోగులు సమైక్యంగా పోరాడాలన్నారు. హక్కులను ఐక్యంగా రక్షించుకోవాలన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వాలు కొమురం భీం ఇచ్చిన నినాదాన్ని జల్ జంగిల్ జమీన్ దూరం చేస్తూ ఆదివాసీ అభివృద్ధిని పక్కనబెడుతున్నాయని అన్నారు. తొలుత బైక్ ర్యాలీగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమురం భీం విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, వైస్ ఎంపీపీ కేవీ రావు, బీరం సుధాకర్‌రెడ్డి, పుచ్చకాయల శంకర్, కనకయ్య, సామా శ్రీనివాసరెడ్డి, వెంకట్రావ్‌గౌడ్, తరున్‌రెడ్డి, బాజీ, ఆదివాసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి వార్త

## కేసముద్రంలో కార్మిక సంఘాల ధర్నా

*కేసముద్రం, ఆగస్టు 9, ప్రభాతవార్త*



కార్మిక చట్టాల అమలు కోరుతూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రంలో తహసిల్ కారా ్యలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రం కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నదన్నారు. సంస్కరణల పేరుతో కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు అనుకూలంగా ఉండేవిధంగా చేసారన్నారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించడం సిగ్గుచేటన్నారు. తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, సిఐటియు, ఇఫ్టూ నాయకులు మంద భాస్కర్, జల్లే జయరాజ్, శివారపు శ్రీధర్, చాగంటి కిషన్, దాసరి లింగస్వామి, రాజు, ఎల్లయ్య పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు

*కేసముద్రం, ఆగస్టు 9, ప్రభాతవార్త*

కేసముద్రం మండలంలోని పలు సబ్‌సెంటర్లలో సెకండ్ ఎఎన్ఎంలు బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. చాలీచాలని వేతనాలతో అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్న తమను గుర్తించి తమను రెగ్యులర్ చేయాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తమ సర్వీసులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో సెకండ్ ఎఎన్ఎంలు ప్రేమలతతో పాటు పలువురు ఆయా సబ్‌సెంటర్ల ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

*రాయపర్తి, ఆగస్టు 9, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఈ నెల 12న హైదరాబాద్‌లో టీఎస్‌సిపిఎస్‌ఈయు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్‌ను బుధవారం ఎంపిడివో జి.కిషన్‌నాయక్, టిఎస్‌సిపిఎస్ రథయాత్ర పోస్టర్‌ను బుదవారం ఎంపిడివో జీ.కిషన్‌నాయక్, టిఎస్‌సీపీఎస్ ఈయు రాష్ట్ర నాయకులు బుచ్చయ్యలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో తుల రామ్మోహన్, పిఆర్‌ఏఈ ప్రియ, జిల్లా ప్రధాన కార్యదర్శి కూనమల్ల శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు బత్తుల నర్సయ్య, శంకర్‌రావు, విజేందర్, నాగేశ్వర్‌రావు, కార్తీక్‌రెడ్డి, రవీందర్, జూనియర్ అసిస్టెంట్ కమల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మణుగూరులో పొంగులేటి పర్యటన

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :*

ఈ నెల 10న ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మణుగూరులో పర్యటించనున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో ఛైర్మన్‌గా ఎన్నికై తొలిసారిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పినపాక నియోజకవర్గంలోని మణుగూరుకు మధ్యాహ్నం 3 గంటలకు విచ్చేస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున స్వాగతం పలికి బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఆయనతోపాటు భద్రాచలం ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య నియోజకవర్గ స్థాయి సమావేశానికి హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని తోగ్గూడెం సమ్మక్క సారక్క గుడి వద్ద స్వాగతం పలికి అక్కడి నుండి బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అనంతరం గుట్ట మల్లారం గ్రామంలోని హనుమాన్ పంక్షన్ హాల్ నందు పార్టీ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అధికారమే లక్ష్యంగా సైనికుల్లా పని చేయాలి

- మూడు నెలలు కష్ట పడితే అధికారం మనదే
- టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు



భూపాలపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త: రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌పార్టీ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు పట్టణంలోని 5ఇంక్లైన్ నుంచి జయశంకర్, అంబేద్కర్ కూడలి మీదుగా హనుమాన్ ఆలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు అంకిత భావంతో మూడు నెలలు కష్టపడితే అధికారం మనదే అని స్పష్టం చేశారు. యువత ముందుండి కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయాలను అందరికి చేరేలా ప్రచారం చేయాలన్నారు. అన్ని వర్గాలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని పేర్కొన్నారు. కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు రాబోయే రోజుల్లో మంచి అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, నాయకులు బుర్ర కొమురయ్య, 16వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, గురిజాల రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, ఉడుత మహేందర్, నగునూరి రజినీకాంత్, తోట రంజిత్, బుర్ర కార్తీక్, బొతు రమేష్, బొతు రాజేష్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన టీయూడబ్ల్యుజే-ఐజేయూ నాయకులు

భూపాలపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఎస్పీగా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన పుల్లా కరుణాకర్‌ను టీయూడబ్ల్యుజే ఐజేయూ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నెలకొన్న పలు సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని దికాకతీయ ప్రెస్‌క్లబ్ ఆవరణలో సియాసత్ ఉర్దూ దినపత్రిక ఎడిటర్ జహీర్ అలీఖాన్ హఠాత్తుగా మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్‌కుమార్, సెక్రటరీ సామంతుల శ్యామ్, కోశాధికారి కుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు రచర్ల ప్రభాకర్, సమ్మయ్యగౌడ్, కుసుమ చంద్రశేఖర్, తెంజు అధ్యక్షుడు సాంబయ్య, సెక్రటరీ రజినీకాంత్, సంతోష్, చారి తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్‌లో మేరీ మట్టీ..మేరీ దేశ్ కార్యక్రమం

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:



భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ గ్రామంలో అజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా మేరీ మట్టి.. మేరీ దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌వైసీ 58 బెటాలియన్ సీఆర్పీఎఫ్, ఎన్ఎస్ కాకతీయ యూనివర్సిటీ, పంచాయితీరాజ్, కేంద్ర సమాచార, ప్రచారశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కేంద్ర యూత్ ఆఫీసర్ అన్వేష్, కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఈసం నారాయణ, సీఆర్‌పీఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ బురలాల్‌మీనా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డీనేటర్ సంధ్యారాణి, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకుల పంపిణీ

ములుగుపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త:



మండలంలోని అంకుశా పురం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చలివాగు ఉప్పొంగి పెరిగి గ్రామంలోని ఇళ్లలోకి వరద నీరు వచ్చి సర్వం కోల్పోయిన బాధితులకు బుధవారం మాజీ స్పీకర్,ప్రస్తు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబాలకు 25 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట చదువు అన్నారెడ్డి, దానబోయిన రాములు, ఎర్రబెల్లి పున్నంచందర్‌రావు, శ్రీనివాస్, స్వరూప, పర్వతాలు, రవి, నారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ దరఖాస్తు గడువు పెంచాలి

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:



నిరుపేదలకు ప్రభుత్వం సొంత స్థలంలో ఇళ్లు నిర్మించుకోవడం కోసం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మీ పథకం దరఖాస్తు గడువు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్‌నాని బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రెండవసారి అధికారంలోకి వస్తే నిరుపేదలకు సొంతిళ్లు నిర్మించుకోవడం కోసం రూ. 5 లక్షలు అందిస్తామని మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 5 లక్షలకు బదులుగా రూ. 3 లక్షలు ఇస్తున్నట్లు చెప్పడం సరికాదన్నారు. అలాగే ఏలాంటి ప్రచారం చేయకుండా దరఖాస్తులను ఆహ్వానించడం ఏమిటన్నారు. ఈ నెల 10వ తేదీ వరకు చివరి తేదీ అని, కేవలం ఐదు రోజుల ముందే ప్రకటన ఇవ్వడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో చొరవ చూపి సెప్టెంబరు 10వ తేదీ వరకు పెంచే విధంగా ఆలోచన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పేదల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడటం మానుకోవాలని హితవుపలికారు.

## కార్మిక శాఖ ఏర్పాటుకు మూడేళ్లుగా పోరాడాం

- శ్రమశక్తి అవార్డు గ్రహిత శ్రీనివాస్

గణపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలో కార్మిక శాఖ అధికారి కార్యాలయం ఏర్పాటు చేయాలని గత మూడేళ్లుగా కృషి చేశానని శ్రమశక్తి అవార్డు గ్రహిత శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ప్రారంభమైన కార్మికశాఖ కార్యాలయంలో అధికారులుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నాలుగు సంవత్సరాల కాలం నుండి కార్మికశాఖ కార్యాలయం కోసం ఎంతో కృషిచేశానన్నారు. పలుమార్లు కార్మిక ఉపాధి కల్పనశాఖ మంత్రి మల్లారెడ్డితో మాట్లాడినట్లు గుర్తు చేశారు. కార్మికశాఖ కార్యాలయం ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి మల్లారెడ్డికి, భూపాలపల్లి ఎమ్మెల్యే రమణారెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ఐ సంధ్యను కలిసిన ఎలుబాక సుజాత

అంబేద్కర్ సెంటర్, ఆగస్టు 9, ప్రభాతవార్త

భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ గుండేటి సంధ్యను చేనేత ఐక్యవేదిక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎలుబాక సుజాత మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా పూలబోకేను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.!


- జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్

భూపాలపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని.. యవ్వనంలో ఏలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడవద్దని జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ యువ ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్యాన్ని చేరుకునేలా దృష్టి సారించాలన్నారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ సామాజిక సేవ, క్రీడా సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డీనేటర్ ఇసం నారాయణ, ఉపాధి కల్పన అధికారి శ్యామల, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రమేష్, మునిసిపల్ చైర్ పర్సన్ వెంకటరాణితో పాటు యువత, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకముందు కార్యక్రమంలో భాగంగా యువత, విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## మోరంచపల్లి వరద బాధితులకు చేయూత

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త



మోరంచపల్లి వరద బాధితులకు చేనేత ఐక్యవేదిక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎలుబాక సుజాత ఆధ్వర్యంలో చేయూతనిచ్చినట్లు తెలిపారు. 18చెంచు కుటుంబాలకు రూ.1000చొప్పున, 3పద్మశాలి కుటుంబాలకు, గడ్డం మహాలక్ష్మీ అనే మహిళ మరణించడంతో వారి కుటుంబానికి రూ.4వేలు, పద్మశాలి రెండు కుటుంబాలకు రూ.1500చొప్పున సహాయం అందించినట్లు తెలిపారు. పద్మశాలి సేవా సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు గోనె భాస్కర్, పట్టణ అధ్యక్షుడు శేరు కుమార స్వామి, నాయకులు దాసరి సుదర్శన్, బడుగు వెంకటేషం, కొండి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల ఆధునీకరణపై సమీక్షా

ప్రభాతవార్త ప్రతినిధి- జయశంకర్ భూపాలపల్లి జిల్లా:

అంగన్‌వాడీ కేంద్రాలలో సాక్ష్యం అంగన్‌వాడీ కింద ఆధునీకరణ పనుల గురించి జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ వాటికలు ఏర్పాటు చేయాలని జిల్లా ఉద్యానవనశాఖ అధికారిని ఆదేశించారు. అలాగే ఆధునీకరణల కోసం ఎంపిక కాబడిన 50 కేంద్రాలలో కావాల్సిన సౌకర్యాలపై వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారిని శైలజను ఆదేశించారు.

# వీధి దీపాలను ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్, ఆగస్టు09, ప్రభాతవార్త : మహబూబాబాద్ పట్టణంలో వీదిదీపాలను వెంటనే ఏర్పాటు చేయాలని సిపియం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్యపు సోమయ్య డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో గత మూడు నెలల నుండి వీదిదీపాలు వెలుగక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. జిల్లా కేంద్రంలో ఒక మంత్రి, ఎంపి, ఎమ్మెల్యే ఉంటున్నారని కనీసం పట్టించుకున్న దాఖలాలు కూడా లేవన్నారు. మున్సిపల్ అధికారులు,ప్రజాప్రతినిధులు వీదిదీపాలు పెట్టించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కాలంలో ఉబ్బరింతతో విష పురుగులు బయటకు వస్తాయని కాలనీల పేద ప్రజలు పనులుచేసుకొని ఇంటికి వెళ్లాలంటే భయాందోళనచెందుతున్నారన్నారు. వెంటనే వీదిదీపాలు ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా మిషన్ భగీరథ నీరు నాలుగురోజులకు ఒకసారి ఇస్తున్నారని నీళ్ల సరిపోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత పైప్‌లైన్‌లకే మిషన్ భగీరథ పైప్‌లైన్ కలుపడం వలన ఆనీటి ఉధృతికి పైపులు పగిలిపోతున్నాయని, వెంటనే కొత్తపైప్‌లైన్ వేసి నీళ్ల అందించాలన్నారు. ఈ



కార్యక్రమంలో సమ్మెట రాజమౌళి, బానోత్ సీతారాం, హేమనాయక్, రావుల రాజు, తోట శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతిలో పంటలు సాగుచేయాలి



చిన్నగూడూరు, ఆగస్టు09, ప్రభాతవార్త

యాజమాన్య పద్ధతిలో పంటసాగుచేస్తే రైతులకు లాభదాయకమని జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రునాయక్ అన్నారు. బుధవారం పంటల వివరాల నమోదు ప్రక్రియలో భాగంగా చిన్నగూడూరు మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులతో పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పత్తిలో రసంపీల్చేపురుగుల మాజమాన్యపద్ధతుల గురించి రైతులకు వివరించారు. వరిలో ఎరువుల యాజమాన్యం, కలుపు మందుల వినియోగం గురించి రైతులకు వివరించారు. వరి నారుపోశాక 20-25తర్వాత నాట్లు వేసుకోవాలనితెలిపారు. ఒకవేళ ముదురునారు ముదిరితే జెజిఎల్ 24423, కేఎన్ఎం 118, జెజిఎల్ 18047, ఆర్ఎన్ఆర్ 15048, సన్నరకాలు ఎంపిక చేసుకొని ప్రత్యేక యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. పత్తిపంటలో మొదటగా బాస్వరం, కాంప్లెక్స్ ఎరువులను వాడకుండా ప్రత్యేక యాజమాన్య పద్ధతులనుపాటించాలన్నారు. ఇప్పటికే అదునుదాటిపోయినందున రైతులు తగు జాగ్రత్తలు తీసుకునేలా వ్యవసాయఅధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని తెలిపారు. ఆయన వెంట విష్ణు, ఏఈవోలు, రైతులుతదితరులు ఉన్నారు.

## మొద్దులగూడెంలో బోనాలు



కురవి, ఆగస్టు09, ప్రభాతవార్త

మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో బుధవారం అంగరంగ వైభవంగా బోనాల వేడుకలను జరుపుకున్నారు.గ్రామంలో మహిళలందరు నూతన వస్త్రాలు అలంకరించుకొని బంధుమిత్రులతో కలిసి బోనాలు ఎత్తుకొనిముత్యాలమ్మ తల్లి గుడికి వెళ్లి ముత్యలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. అనంతరం కోలాట ఆటలతో, పాటలతో తిరుగుపయానమయ్యారు.

## హర్షం వ్యక్తం చేస్తున్న రేషన్‌డీలర్లు



మరిపెడ,ఆగస్టు09,ప్రభాతవార్త

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రేషన్ డీలర్ల సమస్యలను సానుకూలంగా సిఎం కేసీఆర్ పరిష్కరించినందునమరిపెడ మండల రేషన్‌డీలర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మండలకేంద్రంలోని తహశీల్దారుకార్యాలయంలో రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షుడు భూక్య కిషన్ ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయంలోసిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్‌డీలర్లు పంపిణీచేస్తున్న రేషన్‌బియ్యాన్ని కింటాకు రూ.90నుండి 140వరకు, డిలర్‌కు రూ.5లక్షల ప్రమాదభీమా, ఆథరైజెషన్‌రెండు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలకు పెంచడం సంతోషకరం అన్నారు. ప్రతి డీలర్‌కు రూ.5లక్షలహెల్త్‌కార్డు మంజూరుచేయడం హర్షదాయకమన్నారు. ఈ సందర్భంగా మండల డీలర్ల తరుపున సిఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు దాసయ్య, రామన్న, శ్రీను, లింగమూర్తి,రాము,మల్లయ్య, రూప్లా, వెంకన్న, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో ముత్యాలమ్మ తల్లికి బోనాలు

గార్ల ఆగస్టు9 ప్రభాతవార్త:



మండల కేంద్రంతో పాటు జీవంచి పల్లికి చెందిన ప్రజలు ముత్యాలమ్మతల్లికి భక్తిశ్రద్దలతో సాంప్రదాయపద్ధతిలో బోన మెత్తినారు. బుధవారం ప్రతీయేటా లాగే శ్రావణమాసంలో ముత్యాలమ్మతల్లికి బోనాల ఉత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా గ్రామస్తులు, మహిళలు వైభవంగా బోనాలు ఘనంగా నిర్వహించారు. మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ ఈవేడుకలకు ప్రత్యేక శ్రద్దవహించి అన్ని ఏర్పాట్లు చేశారు. శ్రావణమాసంను పురస్కరించుకుని గ్రామంలోని మహిళలు, ఆడపడుచులు సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్దలతో పాలు, బెల్లం, బియ్యంతో వండిన పాయసంను మట్టికుండలో తీసుకుని వేపమండలను కట్టి పసుపు పూసి బొట్లు పెట్టి బోనం తయారు చేస్తారు. ఈబోనం కుండను నెత్తిన పెట్టుకుని మండల కేంద్రంలోని ప్రతీ గడపనుండి మేళతాళాలతో డప్పు చప్పుళ్ళు, డ్యాన్సులతో అమ్మవారిని ఏలుకునే మహిళలు పూనకాలతో పురవీధుల గుండా ప్రదర్శిస్తు బోడాయి తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అచటి నుండి స్థానిక పాఖాల ఏటి దగ్గరలో గల ముత్యాలమ్మ తల్లి దేవాలయం, మరికొంతమంది సీతంపేటరోడ్‌లో గల తూర్పు ఈశాన్యంలో గల ముత్యాలమ్మతల్లికి గ్రామస్తులతో మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, పద్మావతి దంపతులు అతిథులుగా పాల్గొని బోనంతో పాటు చీరసార, కుంకుమ, పసుపులను సమర్పించు కున్నారు. మొక్కులు ఉన్నవారు యాట, మేక పోతులనుగాని కోళ్ళను బలిఇచ్చి ఇష్టంగా మొక్కులు తీర్చుకుంటారు. ఈకార్యక్రమం ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, కోలకుమార్, కందునూరి శ్రీనివాస్ సుజాత, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, తోడేటి శ్రీనివాస్, పల్లెపంగు నాగరాజు, విజయరాముడు, మండరవి, కమ్మరి సంఘం నాయకులు ఎదునూరి కుమారస్వామి, తాళ్ళూరి రవీందర్, బొడ్డుపల్లి వరభద్రం, తాళ్ళపల్లి రమా, పంచాయితీ కార్యదర్శి కుమారస్వామి, సిబ్బంది కిషోర్, మహిళలు, గ్రామపెద్దలు, వివిధ రాజకీయపార్టీ నాయకులు, పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## యంగ్ అచివర్స్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్, ఆగస్టు09, ప్రభాతవార్త

సామాజిక న్యాయ సాధికారత శాఖ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం పి.యం యంగ్ అచివర్స్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లాబిసి సంక్షేమశాఖ అధికారి ఎం.నరసింహస్వామి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 9వ తరగతినుండి 12వ తరగతి వరకు గల ఒ.బిసి, ఈబిసి సంచార తెగల విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్ వర్తిస్తుందని9,10వ తరగతి వారికి సంవత్సరానికి రూ.75000/-, 11,12వ తరగతుల వారికి సంవత్సరానికి రూ.1,25,000/- పాఠశాల ఫీజు,ఇతర అవసరాలకు ఈ స్కాలర్‌షిప్ ద్వారా లబ్ధి పొందవచ్చన్నారు.ఎంపిక చేయబడిన విద్యార్థులకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే ప్రవేశపరీక్షలో మెరిట్ ఆధారంగాఎంపిక ప్రక్రియ ఉంటుందని తెలిపారు.

## కార్మికుల పొట్ట కొట్టడంలో బిజెపి ముందుంది





మహబూబాబాద్, ఆగస్టు09, ప్రభాతవార్త

దేశంలో కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికుల పొట్ట కొట్టడంలో బిజెపిముందుందని సిఐటియు, ఎఐటియుసి,ఐఎఫ్‌టియు సంఘాల జిల్లా కార్యదర్శులు కుమ్మరికుంట్ల నాగన్న,రేషపల్లి నవీన్, హెచ్.లింగన్నలు విమర్శించారు. బుధవారం సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయంఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అనేక సంవత్సరాల త్రం పోరాడి సాదించుకున్న44కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్‌గా చేయడాన్ని దేశంలో అన్ని కార్మిక సంఘాలు పూర్తి వ్యతిరేకిస్తున్నారని న్నారు.క్విట్ ఇండియాలో భాగంగా ఈరోజు,రేపు దేశంలో ఉన్న సంఘటిత, అసంఘటిత కార్మికులు పెద్దఎత్తునపాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఇప్పటికైనా వెంటనే నాలుగు కోడ్స్‌ను రద్దుచేసి గతంలో ఉన్న 44కార్మిక చట్టాలను అమలుచేయాలని లేనియెడల బిజెపి ప్రభుత్వంపై పెద్దఎత్తున ఆందోళనలు, పోరాటాలునిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్, సుధాకర్, వెంకన్న, కుమార్, శంకర్, జెకర్య,సోమయ్య,కోటేష్, ఏకాంబరం, మధు, శ్రీను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎంస్ఎస్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్, ఆగస్టు09, ప్రభాతవార్త



తెలంగాణ సాంస్కృతిక సారథి మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొమిరె వెంకన్న తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షునిగా జబర్దస్త్ రాజమౌళి, ప్రధాన కార్యదర్శిగా మెరుగు రవీందర్‌గౌడ్, కోశాధికారిగా దేశెట్టి ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా పోతురాజుఅశ్విని, ప్రచార కార్యదర్శిగా మిట్ట గడపల భరత్, దర్శనం యుగంధర్, మహిళా కార్యదర్శులుగా కొదుమూరికీర్తి, చెదుపాక కవితతోపాటు 27మందితో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరంప్రజాయుద్దనౌక గద్దర్‌కు జోహార్లు అర్పిస్తూ తీర్మానం చేశారు.

# కార్మిక వ్యతిరేఖ విధానాలపై పోరాడండి

నెల్లికుదురు, ఆగష్టు 9, ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం కార్మిక వ్యతిరేఖ విధానాలపై పోరాటం చేయడానికి కార్మిక సంఘాలన్నీ సిద్ధం కావాలని సిఐటియు,ఏఐటియుసి నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం ఈ మేరకు స్థానిక అంబేడ్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని,ప్రభుత్వ రంగసంస్థలను ప్రవేట్‌పరం చేయరాదని, పెట్రోల్,డిజిల్ అన్ని రకాల పన్నులు తగ్గించాలని, కాంట్రాక్టు విధానం రద్దు చేయాలని, అశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం వంటి స్కీం వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేసి, కేంద్రప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,ప్రజాపంపిణి వ్యవస్థ ద్వార 9 నిత్యవసర సరుకులు ఇవ్వాలని,ఐకేపి విఓఏలకు వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు, ఏఐటియుసీ మండల అధ్యక్ష,కార్యదర్శులు యాసం వెంకన్న, బైస స్వామి,ఇరుగు అనీల్, పెరుమాండ్ల తిలక్,చిర్ర వెంకన్న, పాష తదితరులు పాల్గొన్నారు.



## సీఎంపిఎఫ్ వివరాల కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్

కోల్‌బెల్ట్, ఆగస్టు09, ప్రభాతవార్త



సింగరేణి కార్మికులకు సీఎంపిఎఫ్ వివరాల కోసం తలెత్తుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావటం జరిగిందని గోదావరిఖని రీజియన్ కమీషనర్ హరి పచౌరీ వెల్లడించారు. భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి జీఎం కార్యాలయంలో బుధవారం సమావేశ మందిరంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో హరి పచౌరీ మాట్లాడారు. ఇక నుండి ఉద్యోగుల సీఎంపిఎఫ్ వివరాల కోసం చిట్టీల కోసం ఎదురు చూడకుండా ఒక ప్రత్యేక పోర్టల్‌ను రూపొందించటం జరిగిందని అన్నారు. తద్వారా సింగరేణి కార్మికులు తమ సీఎంపిఎఫ్ జమ వివరాలను చూసుకునే అవకాశం కల్పించామన్నారు. సీఎంపిఎఫ్, పిఎఫ్ ధరఖాస్తులను నింపేటప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలు పాటించాలని, ఈవిషయంలో ఆయా గనుల సంక్షేమాధికారులు దృష్టి సారించాలని కోరారు. సీఎంపిఎఫ్ నామినేషన్‌ల విషయంలో ఎదురయ్యే సమస్యల గురించి తెలియపరచి వాటిని ఎలా పరిష్కరించాలో హరి పచౌరీ అడిగి తెలుసకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం బండి వెంకటయ్య, ఇతర శాఖల అధికారులు కవీంద్ర, అజ్మీర తుకారాం, డాక్టర్ సురేష్, సిజే సురేఖ, బి శివకేశవరావు, జి రాజు, బి శ్యాంప్రసాద్, క్రాంతికుమార్, యూనియన్ నాయకులు బడితెల సమ్మయ్య, మోటపలుకుల రమేష్, జోగ బుచ్చయ్య, తొగరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

కొత్తగూడ ఆగష్టు 9 ప్రభాతవార్త



ప్రపంచ ఆదివాసీ దినోత్స వాన్ని కొత్తగూడ మండల ఆదివాసీ వివిధ సంఘాల నాయకులు ఘనంగా జరుపుకు న్నారు. ముందుగా గాంధీనగర్ గ్రామం నుండి ఆదివాసీలు వివిధ వేశాధారణలో డోలీ చప్పుల్లతో సాంప్రదాయ నత్యాలు చేస్తూ, విల్లంబులు ఎక్కుపెట్టి 500 మంది ఆదివాసీలతో రాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి, డాక్టర్ బియ్యాల జనార్ధన్ విగ్రహానికి, కొమురంభీం విగ్రహంకు పూలమాలలు వేశారు. ప్రొపేసర్ ఈసం సారయ్య, తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి ఆదివాసీ జేండాను ఎగురువేశారు. కార్యక్రమంలో ఏఈజేఏసీ నాయకులు వాసం వీరాస్వామి, చుంచ సారయ్య,ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, ఎన్డీ నాయకులు భూర్క వెంకటన్న, పుల్లన్న, నర్సక్క, వివిధ సంఘాల నాయకులు ఆలూరి రాజు, కుంజ నర్సింగరావు, విజయ్, తోలెం దాసు, వట్టం సాయిలు, సిద్దబోయిన లక్ష్మినారాయణ(డీలర్), ఎంపల్లి సమ్మయ్య, సారయ్య, పెనుక లక్ష్మణ్,తుర్స శ్రీరాములు, సందీప్, పెనుక రాంచందర్, అల్లెం జంపయ్య, సిద్దబోయిన సంజీవ, వాసం రాజమ్మ, బంగారు సమ్మక్క, కంగాల స్వరూప, సరోజన పాల్గొన్నారు.

## - పీఎంఎఫ్ఎంఈ రాయితీ రుణాలను వినియోగించుకోవాలి

- ఆస్తుల కల్పనకు కృషి చేయాలి
- డీఆర్డీఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ (ఏపీడీ) గొట్టె శ్రీనివాస్


రాయపర్తి, ఆగష్టు 9, ప్రభాతవార్త

స్వయం సహాయ సంఘాల, మహిళలు గ్రామైఖ్య సంఘాల బ్యాంకుల ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయంతో వివిధ రకాల వ్యాపారాలను స్థాపించుకొని అన్ని రంగాలలో ప్రగతి సాధించి పారిశ్రామియవేత్తలుగా ఎదగాలని డీఆర్డీఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్(ఏపీడీ) గొట్టె శ్రీనివాస్, అన్నారు. బుధవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో గల తుంగభద్ర వీవోలోని వెన్నెల మహిళా సంఘం సభ్యురాలు వేముల స్వరూప, ఏపీజీవీబీ ఇల్లంద శాఖ ఆర్థిక సహకారంతో సెర్ప్ పీఎంఎఫ్ఎంఈ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ కోసం 5లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పిండిగిర్ని నూనె పప్పు మిల్లుల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకుల ద్వారా అందిస్తున్న వివిధ రకాల రునాలతో ఆస్తుల కల్పనే ధ్యేయంగా వ్యాపార వాణిజ్య, రంగాల్లో రాణించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమలు చేస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్‌లో పీఎం ఎఫ్ఎంఈ, పీఎంఈజీపీ పథకాల ద్వారా 35 శాతం రాయితీ రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఈ సదవకాశాన్ని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ మేనేజర్ శ్రీనివాస్, డీపీఎం సరిత, ఫీల్డ్ ఆఫీసర్ దుర్గాప్రసాద్, సెర్ప్ ఏపీఎం వేణు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య, గ్రామ, మండల ఓఎంఎస్ అధ్యక్షురాలు ఎడ్ల అరుణ, జనగాం మౌనిక, వీవోఏలు కత్తి స్రవంతి రమ, రమ్య, ఆకుల స్రవంతి, శోభ, పద్మ, మహిళా సంఘాల లీడర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహమూద్‌పట్నంలో ఆదివాసీ దినోత్సవం

కేసముద్రం, ఆగష్టు 9, ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని మహమూద్‌పట్నం గ్రామంలో బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ సేవాలాల్, కొమురంభీం, అంబేడ్కర్, ఇందిరగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి ఆయా తెగలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాం గ్రెస్‌దేనన్నారు. ఆదివాసీలను తప్పుడు హామీలతో బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదన్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు చుక్కల ఉదయచందర్, అల్లం నాగేశ్వర్‌రావు, దస్రునాయక్, నాయిని సత్యపాల్‌రెడ్డి, బండారి దయాకర్, అంబటి మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాబులాల్, సురేష్, తిరుపతి, యాకుబ్, రాంమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## తొర్రూరు డిపో సిబ్బందికి అవార్డులు

తొర్రూరు,ఆగస్టు 09,ప్రభాతవార్త



తొర్రూరు ఆర్టీసి డిపోలో విధులు నిర్వహిసున్న సిబ్బందికి రీజినల్ మేనేజర్ శ్రీలత ప్రగతి చక్ర అవార్డులను ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో బుధవారం అందించారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన స్వామి,త్యాగరాజు,మమత శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది వృత్తిరీత్యా అంకిత భావంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డులు రావడంతో మాపై మరింత బాధ్యత పెరిగిందని అవార్డులు పొందిన సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ ఎం కృపాకర్ రెడ్డి,డిపో మేనేజర్ పరిమళ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తు గడువును పొడిగించాలి

తొర్రూరు,ఆగస్టు 09,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి దరఖాస్తు గడువును పొడిగించాలని సిపిఐ(ఎంఎల్) ప్రజాపందా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ప్రభుతా వ్విన్ని కోరారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు 3 లక్షల సహాయం కింద దరఖాస్తులను చేసుకోవడానికి 3 రోజులే గడువు ఇవ్వడం సరికాదని అన్నారు. ప్రభుత్వం సూచించిన పత్రాలు లబ్ధిదారులు సమర్పించాలంటే సమయం సరిపోదని ప్రభుత్వం మరోసారి ఆలోచించి గడువును పెంచాలని అన్నారు. ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు అవినీతి అక్రమాలకు తావునియ్యకుండా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. ఇష్టానుసారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామంటే అర్హులైన పేదలందరితో ఉద్యమించక తప్పదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకన్న,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు అందచేత

నెల్లికుదురు, ఆగష్టు 9, ప్రభాతవార్త

మండలంలోని మేచరాజుపెల్లి శివారు కొత్తూరు తండా ప్రాథమిక పాఠశాలలో బిఆర్ఎస్ నాయకురాలు,మానుకోట ఎంపి మాలోతు కవిత బాల్య మిత్రురాలు కటికనేని హరితమ్మ జన్మధినంను పురస్కరించుకుని,కవితక్క సైన్యం వ్యవస్థాపక అధ్యక్షులు,ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్ సొసైటీ డైరెక్టర్ కొయ్యేడి వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థిని,విద్యార్థులకు నోటు పుస్తకాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి గుంశావలీ,అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గూడూరులో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని బుధవారం గూడూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు గూడూరు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి ఆదివాసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ పరంగా ఆదివాసీలకు సంక్రమించిన హక్కులను కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయన్నారు. దేశంలో ఆదివాసీ మహిళలకు రక్షణ కరవైందన్నారు. అత్యాచారాలు, హత్యలు విచక్షణా రహితంగా కొనసాగుతున్నాయన్నారు. ఆదివాసీ హకు ్కల కొరకు ఏర్పాటు చేసిన చట్టాలను ఏజెనీ ్స ప్రాంతాల్లో పాలకులు తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. జిఓనం.3ను చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేసారు. ఏజెన్సీ ప్రాంతాల్లో జీవనం కొనసాగిస్తున్న వలస గిరిజనేతరులను మైదాన ప్రాంతాలకు తరలించాలని, లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలని డిమాండ్ చేసారు. ఆదివాసీలతో ఎస్టీ కమీషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ దాని అనుబంధ సంఘాల నాయకులు పొడుగు కృష్ణమూర్తి, ఎట్టి వెంకన్న, దారం స్వామి, మోకాళ్ల వెంకన్న, మల్లిఖార్జున్, మంగయ్య, పల్లె వెంకన్న, శ్రీను, శ్రీపతి, పొనక వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

**నేలవంచ గ్రామంలో..**

మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న నేలవంచ గ్రామంలో అక్కడి పాఠశాల హెచ్ఎం మద్దెల రమేష్ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ జెండాను ఎగురవేసారు. ఆదివాసీ ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, చదువుల పట్ల ఆసక్తి పెంచుకొని ఉన్నత స్థాయిలకు ఎదగాలని కోరారు. ఈ



కార్యక్రమంలో అడ్వకేట్ ఆనంద్, ఎఐఎ రాష్ట్ర కార్యదర్శి మూతి భద్రి, రవీందర్, సుధాకర్ పాల్గొన్నారు.

**ఏఐటిఎఫ్ ఆధ్వర్యంలో..**

ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో గూడూరులో బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర ్వహించారు. ఈమేరకు పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఆదివాసీ వ్యతిరేక అటవీ సంరక్షణ బిల్లు 2023ను వెంటనే ఉపసంహరించుకోవాలని, మణిపూర్ రాష్ట్రంలో కొనసాగుతున్న మారణహోమాన్ని అరికట్టడంలో విఫలమైన బీరేన్‌సింగ్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని ఈ సందర్భంగా ఏఐటిఎఫ్ నాయకులు డిమాండ్ చేసారు.




## గృహలక్ష్మి ధరఖాస్తుల జాతర



గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

గృహలక్ష్మి పథకం కింద తొలివిడత ధరఖాస్తుల సమర్పణకు ఈనెల 10 చివరి తేదీ కావడంతో ధరఖాస్తులు అందజేసేందుకు ప్రజలు ఎగబడుతున్నారు. ప్రధానంగా ధరఖాస్తుదారులు తమ కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు కూడా అందజేయాల్సి ఉండడంతో సర్టిఫికెట్ల కొరకు ధరఖాస్తులు చేసుకుంటున్న వారితో మీ సేవా కేంద్రాలు కిటకిటలాడిపోతున్నాయి. మండలంలోని 39 గ్రామపంచాయతీలకు సంబంధించి గృహలక్ష్మి ధరఖాస్తుల స్వీకరణకు తహసిల్ కార్యాలయంలో ఒక కౌంటర్, మండల పరిషత్ కార్యాలయంలో మూడు కౌంటర్లు ఏర్పాటు చేసారు. ఈనెల 8 నుండే ధరఖాస్తులు అందజేస్తుండగా బుధవారం ఆ సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. ఇక గురువారం చివరి తేదీ కావడం వల్ల రద్దీ విపరీతంగా ఉండే పరిస్థితి కనిపిస్తోంది. వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ధరఖాస్తు దారులు బుధవారం తహసిల్ కార్యాలయంలో 650 మంది, మండల పరిషత్ కార్యాలయంలో 482 మంది తమ ధరఖాస్తులు అందజేసినట్లు తెలుస్తున్నది. గ్రామాల వారీగా రిజిష్టర్లు నిర్వహిస్తున్న అధికారులు ఆయా గ్రామాల నుండి అందిన ధరఖాస్తుల వివరాలను నమోదు చేస్తున్నారు. ధరఖాస్తుదారులు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని ఒకవైపు సోషల్ మీడియాలో పలువురు పోస్టులు పెడుతున్నప్పటికీ మీ సేవా కేంద్రాల వద్ద వీటి కోసం క్యూ కడుతూనే ఉన్నారు.

# గూడూరుకు 108 కొత్త వాహనం

గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

రాష్ట్రంలో 108 అంబులెన్స్‌ల నిర్వహణ కొరకు ఇటీవల కొత్త వాహనాలను ఏర్పాటు చేసిన క్రమంలో గూడూరు మండలానికి కూడా ఒకటి కేటాయించారు. హైదరాబాద్ నుండి ఈనెల 8 రాత్రి అంబులెన్స్ కొత్త వాహనాన్ని సిబ్బంది గూడూరు సిహెచ్‌సి ప్రాంగణానికి తరలించారు. పాత అంబులెన్స్ వాహనంలో ఉన్న సమాగ్రిని కొత్త వాహనంలోకి మార్చారు. ఈ సందర్భంగా 108 టెక్నీషియన్ హన్మంతు



కొత్త వాహనంలో ఏర్పాటు చేసిన అదనపు సౌకర్యాల గురించి తెలిపారు. ప్రమాద స్థలంలో క్షతగాత్రులను అంబులెన్స్‌లోకి ఎక్కించేందుకు స్ట్రెచర్‌తో పాటు వీల్ చైర్‌ను కూడా ఇచ్చినట్లు తెలిపారు. గుండెపోటుకు గురైన వారిని ఆసుపత్రికి తరలించే సమయంలో ఉపయోగ పడే యంత్ర పరికరాలను కూడా ఈ కొత్త వాహనంలో అందుబాటులో ఉంచారని తెలిపారు. పాత వాహనంలో ఉన్న దాని కన్నా కొత్త వాహనంలో ఇవే కాకుండా పేషంట్లకు ఉపయోగపడే విధంగా ఇంకా కొన్ని అదనపు సౌకర్యాలను కూడా ఏర్పాటు చేసినట్లు హన్మంతు తెలిపారు. పాత వాహనాన్ని తిరిగి హైదరబాబాద్‌కు తరలించనున్నట్లు తెలిపారు.

# పంచాయతి కార్మికుల సమ్మె విరమణ



గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

తమకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పంచాయతి ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నెల రోజులుగా చేస్తున్న సమ్మెను బుధవారం నుండి తాత్కాలికంగా విరమించు కున్నారు. ఇందులో భాగంగా గూడూరు మండలంలో పంచాయతి కార్మికులు సమ్మె శిబిరాన్ని ఎత్తివేసి తాము విధుల్లో చేరుతున్నట్లు ఎంపిఓ చంద్రమోహన్‌కు బుధవారం లేఖను అందజేసారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మొహినొద్దీన్, వెంకటయ్యలు మాటా ్లడుతూ జెఎసి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు తాము గూడూరులో 34 రోజులుగా చేస్తున్న సమ్మె విరమించి బధవారం విధుల్లో చేరుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర పంచాయతిరాజ్‌శాఖ మంత్రి దయాకర్‌రావు జెఏసి ప్రతినిధులతో జరిపిన చర్చలు పాక్షికంగా సఫలం అయ్యాయని, మంత్రి పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఆయన ముందుకొచ్చారని తెలిపారు. ప్రస్తుతం గ్రామాల్లో పారిశుధ్య పనుల ప్రాధాన్యతను గుర్తించి మంత్రి హామీ మేరకు తమ సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసామని, 15 రోజుల్లో ప్రభుత్వం తమ డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించకుంటే మళ్లీ సమ్మె చేపట్టడానికి రాష్ట్ర జెఏసి నిర్ణయించిందని తెలిపారు. తమ సమ్మెకు సహకరించిన వారందరికీ వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో చార్టులు ప్రదర్శించాలి

గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త



అంగన్‌వాడీ కేంద్రాల్లో సంబంధిత అంగన్‌వాడీ టీచర్లు ఐఐసి, టిఎల్ఎం చార్టులు మరిన్ని ప్రదర్శించాలని గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి నిలోఫర్‌అజ్మీ కోరారు. ప్రాజెక్టు పరిధిలోని గంగారం మండలంలోని గంగారం, కాటినాగారం గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం సందర్శించినట్లు సిడిపిఓ తెలిపారు. ఆయా కేంద్రాలకు హాజరవుతున్న ప్రీ ప్రైమరీ స్కూల్ చిన్నారులను పరిశీలించి వారిని అక్షరమాల, అంకెల గురించి అడగడం జరిగిందన్నారు. అడిగిన ప్రశ్నలన్నింటికీ చిన్నారులు సమాధానాలు చెప్పారన్నారు. ఆయా కేంద్రాల పరిధిలోని గర్భిణీలు, బాలింతలతో మాట్లాడి పలు సూచనలు చేయడం జరిగిందని, పిల్లల ఎదుగుదలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగిందన్నారు. ఇతర ఆహార పదార్థాలను స్టాకు రిజిష్టర్ల ఆధారంగా తనిఖీ చేయడం జరిగిందని, వండి అందిస్తున్న ఆహార నాణ్యతలను కూడా పరిశీలించడం జరిగిందని సిడిపిఓ తెలిపారు.

## 13న గూడూరులో బోనాల పండుగ

గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

ఈనెల 13న గూడూరు గ్రామపంచాయతి పరిధిలో ముత్యాలమ్మతల్లి బోనాల పండుగ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సర్పంచ్ రమేష్‌నాయక్ తెలిపారు. ఈ సంవత్సరం అధిక శ్రావణమాసం వచ్చినందున బోనాల పండుగ ఎప్పుడు నిర్వహించాలనే దానిపై సందేహాలు తలెత్తిన క్రమంలో గ్రామ ముఖ్యులు, పురోహితులతో బుధవారం గ్రామపంచాయతి కార్యాలయంలో సమావేశం నిర్వహించి తేదీ నిర్ణయంపై చర్చించారు. అందరి ఏకాభిప్రాయం మేరకు ఈనెల 13 ఆదివారం బహుళ ద్వాదశి అనుకూలంగా ఉన్నట్లు గుర్తించి ఆ రోజు గ్రామపంచాయతి పరిధిలో బోనాల పండుగ నిర్వహణకు నిర్ణయించారు. స్థానికులు ఈ విశయాన్ని గమనించి పండుగకు సిద్ధం కావాలని సర్పంచ్ కోరారు. పంచాయతి పరిధిలో ఉన్న అన్ని ముత్యాలమ్మ దేవాలయాల వద్ద పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

## వరద భాధితులకు బియ్యం అందజేత

గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త



గత నెలలో కురిసిన భారీ వర్షాలకు ములుగు నియోజకవర్గంలో వరదలకు గురైన కుటుంబాలను ఆదుకునేందుకు మండలంలోని గాజులగట్టు కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో 10 క్వింటాళ్ల బియ్యం అందజేసారు. ఈమేరకు ములుగుకు తరలివెళ్లిన స్థానిక నాయకులు అక్కడ ఎమ్మెల్యే సీతక్కను కలిసి బియ్యం అందజేసారు. వరద భాధితులను ఆదుకునేందుకు ఎవరికి సాధ్యమైన రీతిలో వారు స్పందించాలని తాను ఇచ్చిన పిలుపు మేరకు గాజులగట్టు గ్రామం నుండి బియ్యం అందజేయడం అభినందనీయమని ఎమ్మెల్యే సీతక్క ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి యాకుబ్‌పాషా, పడిగె రమేష్, ఉపసర్పంచ్ ఎలికట్టె వెంకన్న, ధరంసోతు బాలు, కామగాని చంద్రమౌళి, ధారావత్ బాలు, కొర్ర సూక్య, సాయి, రమేష్ పాల్గొన్నారు.

## పోటాపోటీగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గూడూరు మండల కేంద్రంలో ఆ పార్టీలోని రెండు వర్గాలు వేరువేరుగా పోటాపోటీగా నిర్వహించాయి. ఈమేరకు మహబూబాబాద్ రోడ్డులోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంటి స్వామి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ జెండా ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, శ్రీపాల్‌రెడ్డి, యాకుబ్‌పాషా, ముక్తేశ్వర్, రసూల్, మల్లేష్, కొమ్మాలు తదితరులు పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ జెండా ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల నరేష్‌రెడ్డి, కిషన్, అజ్మీర మాలు, సుదర్శన్, కిరణ్,

## కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం



### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**రాయపర్తి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

కష్టకాలంలో కార్యకర్త కుటుంబాలకు అండగా ఉండి వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి శ్రీనివాస్ గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా మృతుని భార్య అంబటి రమాదేవి కి.వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు సుధాగాని రమేష్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదంలో మరణించగా భార్య సుధాగాని సోమాలక్ష్మిలకు బిఆర్‌ఎస్ పార్టీ నుండి మంజూరు అయిన 200000 రూపాయల విలువగల బీమా చెక్కులను హన్మకొండలోని క్యాంపు కార్యాలయంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు జాజునాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కంఇకట్ల స్వామి, గూబ ఎల్లయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొమ్మటి సుభాష్, పార్టీ ముఖ్య నాయకులు సుదాగాని రంజిత్, మంద యాకుబ్‌రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, తాటికాయల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖీ

### విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా విద్యాధికారి

**నల్లబెల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో జిల్లా విద్య అధికారి డి.వాసంతి బుదవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ముందుగా ఎఫ్ఎల్ఎన్ సమయంలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులను పాఠశాలలోని సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమం ద్వారా ఎల్ఎల్ఎన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయాలని దానికి ఉపాధ్యాయుల చొరవ ముఖ్యమన్నారు. విద్యార్థులు ఎలా నేర్చుకోవాలి అనే దానిపై ఉపాధ్యాయులు లోతుగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని దీని వల్ల సత్ఫలితాలు సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలని రాగి జావను తప్పనిసరిగా అందించాలని ఆమె ఆదేశించారు. మధ్యాహ్న భోజనంలో ఎమైనా లోటుపాట్లు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మన ఊరు మనబడిలోని వివరాలను స్థితిగతులను ఉపాధ్యాయుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా తెలుగు ఇంగ్లీషు, గణితంపై ఆరు రోజులుగా జరిగిన ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం బుదవారం ముగియడంతో నోడల్ అధికారులు శ్రీనివాసరావు, ఏ.రామస్వామిలు, ఆర్‌పిలు, సతీష్, బిక్షపతిల ద్వారా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.



## నర్సంపేటలో ఘోర ప్రమాదం







(మొదటి పేజీ తరువాయి..)

ఈ బస్సులో 30మంది పిల్లలు ఉండగా దీంట్లో 15మందికి గాయాలయ్యాయి. ఇదిలా ఉండగా పెద్ది స్వప్న కారులోనే స్పృహ తప్పి పడిపోవడంతో ఆమెతో పాటు డ్రైవర్‌ను హుటాహుటిన ఆసుపత్రికి తరళించారు. గాయపడిన పిల్లలను పట్టణంలోని అమ్మా ఆసుపత్రిలో చేర్పించారు. ఇన్నోవా వాహనంలోని బెలూన్‌లు తెరుచుకోవడంతో పెద్ది స్వప్న ప్రమాదం నుండి బయటపడింది. సంఘటన జరిగిన వెంటనే చుట్టుపక్కల ప్రజలు వందల సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఇంతలో స్థానిక పోలీసులు వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కాగా జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్నను వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా ఆమెకు కాలు ప్యాక్చర్ అయినట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గురైన ఇన్నోవా కారు నుజ్జునుజ్జయింది. పోలీసులు విచారణ చేపట్టారు.

## పిహెచ్‌సిల పనితీరు మెరుగు పరుస్తాం

### నూతన జిల్లా వైద్యాధికారి అంబరీష



**గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త**

జిల్లాలో పిహెచ్‌సిల పనితీరు మరింత మెరుగు పరచి రోగులకు సక్రమమైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తామని నూతనంగా డిఎంహెచ్ఓగా భాధ్యతలు చేపట్టిన డాక్టర్ అంబాల అంబరీష అన్నారు. భాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా బుధవారం గూడూరు మండలంలోని అయోధ్యాపురం, తీగలవేణి పిహెచ్‌సిలతో పాటు గూడూరు సిహెచ్‌సిని సందర్శించారు. పిహెచ్‌సిల సందర ్శన సందర్భంగా ఆయా ఆసుపత్రులలో సిబ్బంది హాజరు రిజిష్టర్లను పరిశీలించారు. వైద్యం కోసం వచ్చిన రోగులు, చిన్నపిల్లల తల్లులు, గర్భిణీలతో ఆయన మాట్లాడి ఆసుపత్రుల్లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గూడూరు సిహెచ్‌సిలో డిఎంహెచ్ఓ అంబరీష విలేకరులతో మాట్లాడారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాలు పిహెచ్‌సిలలో నిరంతరం కొనసాగించేలా చూస్తామన్నారు. పిహెచ్‌సిల నిర్వహణలో ఇప్పటి వరకు ఏమైనా లోటుపాట్లు ఉన్నట్లయితే వాటిని గుర్తించి సరి చేస్తామన్నారు. ఆసుపత్రుల మౌలిక సౌకర్యాలకు సంబంధించి ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామన్నారు. జిల్లాలో మొత్ ్తం 27 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పని చేసు ్తన్నాయిని, వాటికి అనుబంధంగా కొనసాగుతున్న పల్లె దావఖానల పనితీరు పట్ల కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. డిఎంహెచ్ఓ వెంట సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాసరావు ఉన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారం దోహదం



### జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా

**ప్రభాతవార్త ప్రతినిధి- జయశంకర్ భూపాలపల్లి జిల్లా:**

జిల్లాలోని కార్మిక సమస్యల పరిష్కారానికి సహాయకార్మిక అధికారి కార్యాలయం ఎంతో దోహదం చేస్తుందని జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్‌లోని ఎన్ఆర్‌సీ భవనంలో ఏర్పాటు చేసిన నూతన సహాయ కార్మిక అధికారి కార్యాలయాన్ని ఎమ్మెల్యే గండ్రతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. భూపాలపల్లి జిల్లాలో లేబర్ కార్యాలయం లేకపోవడం వల్ల 30 కిలో మీటర్ల దూరంలో ఉన్న ములుగు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదన్నారు. కార్మికుల కార్యాలయం ద్వారా కార్మికుల సమస్య పరిష్కారం అవుతాయని, దీనిపై ప్రతీ వారం రివ్యూ నిర్వహించి సమస్యలు త్వరగా పరిష్కారమయ్యే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిప్యూటీ కమిషనర్ సామ్యూల్, జాయింట్ కమిషనర్ సునీత, కార్మిక అధికారి వినోద, వివిధ కార్మిక సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## తల్లి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షం

**తొర్రూరు,ఆగస్టు 09,ప్రభాతవార్త**

ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉందని కేసీఆర్ పరిపాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.బుధవారం డివిజన్ కేంద్రంలో జరిగిన బోనాల పండుగ వేడుకలో మంత్రి బోనం ఎత్తుకుని మహిళలతో కలిసి గుడిలో మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం 1.33 ల క్షల ఉద్యోగ ఖాళీలను భర్తి చేశారని 152 కోట్లతో తొర్రూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేయనున్నామని తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తొర్రూరుని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు.పట్టణ కేంద్రంలో 726 డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేసామని 412 గృహాల నిర్మాణం పూర్తయ్యిందన్నారు.పార్టీలకు అతీతంగా పేదలకు గృహాలు అందిస్తామన్నారు.ఖాళీ స్థలాలున్న వారికి 3 లక్షలు మంజూరు చేస్తామన్నారు.నియోజక వర్గంలో 10 వేయ్యిల మందికి కుట్టు శిక్షణ అందించి వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు.500 మందికి దళిత బంధు సహాయం అందించామని మరో 500 మందికి అందించేందుకు కృషి చేస్తామన్నారు.ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,పట్టణ అభివృద్ధి కమిటి చైర్మన్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు,వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు దొంగరి రేవతి,శ్రీనివాస రావు, నాయకులు దొంగరి శంకర్, కర్నె నాగరాజు, కుర్ర శ్రీనివాస్, జైసింగ్, జలీల్, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

